నవతెలంగాణ
1
వరంగల్
సోమవారం మార్చి 10, 2025

రేపటి నుండి ఇంటర్ మూల్యాంకనం

సంస్కృతంతో ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లాలో లాల్ బహదూర్ జూనియర్ కళాశాలలో మూల్యాంకనం ఈ నెల 10వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ తెలిపారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు సోమవారం నుంచి సంస్కృతం సబ్జెక్టుతో మూల్యాంకనం ప్రారంభం కానున్నట్లు వివరించారు.ఈ సంవత్సరం నుండి నూతనంగా ప్రారంభమైన స్పాట్ వ్యాల్యువేషన్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మూల్యాంకన కేంద్రంలో స్ట్రాంగ్‌రూం గదులు, మూల్యాంకన గదులను సిద్ధం చేసినట్లు వివరించారు. మూల్యాంకనానికి బోర్డు ఆదేశాల మేరకు సిబ్బందిని, తాగునీరు, ఫ్యాన్లు తదితర అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు తెలుపారు. వరంగల్ తో పాటు మహబూబాబాద్, ములుగు జిల్లాల మూల్యాంకన సిబ్బంది పాల్గొననున్నారు.

23న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఈ నెల 23న నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ విద్యార్థుల సమ్మేళనం జయప్రదం చేయాలని పూర్వ విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం వరంగల్ ఉర్సుగుట్ట వద్దగల పల్లం టవర్స్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా పూర్వ విద్యార్థుల సమ్మేళన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా పూర్వ విద్యార్థుల సమ్మేళన గోడపత్రికను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శులు సిహెచ్ రంగయ్య, మేరుగు అశోక్, వడ్డేపల్లి శ్రీకాంత్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఇసంపల్లి బాబు ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు మర్రి శ్రీనివాస్, సింగారపు బాబు, గడ్డం రవి, భోగి సురేష్, బండి పర్వతాలు, నాయిని రవి, ఆకారపు శ్రీను, గొర్రె దయాకర్, ఎస్కే రాజు, చిరంజీవి, దేవులపల్లి కిరణ్, ప్రస్తుత ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యార ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



ఫోర్త్ క్లాస్ ఉద్యోగులకు తీరని అన్యాయం

- వర్ధన్నపేట సమితి అధ్యక్షులు రవీందర్

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన జీవో నెంబర్ (6)లో ఆఫీస్ సబార్డినెట్ నైట్ వాచ్మెన్ పోస్టులను న్యూమరైజ్ చేస్తూ కారుణ్య నియామకంలో జూనియర్ అసిస్టెంట్లుగా నియమించడం వల్ల తెలంగాణ పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని వర్ధన్నపేట సమితి అధ్యక్షులు కొత్తపల్లి రవీందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 25ఏండ్లుగా ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న ఆఫీస్ సబార్డినేట్‌లకు అన్ని అర్హతలు ఉండి డిగ్రీ, పీజీ, బీటెక్ చదివి అర్హతలు ఉన్నప్పటికీ జూనియర్ అసిస్టెంట్ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు ఖాళీలు లేవని ఆఫీస్ సబార్డినేట్ మాత్రమే ఖాళీలు చూపించడంతో ఆందోళనకు చెందుతున్నారని అన్నారు. ఇతర డిపార్ట్మెంట్ల నుండి వచ్చిన వారికి మాత్రం జూనియర్ అసిస్టెంట్లుగా నియమిస్తూ సర్వీస్‌లో ఉన్న ఆఫీస్ అపార్ట్మెంట్లకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట సమితి కార్యదర్శి మునుకుంట్ల వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు ఎండీ జావేద్, ఉపాధ్యక్షులు కంచర్ల ప్రభుదాస్, కోఆప్షన్ సభ్యులు గాయల సుమన్, మహిళా అధ్యక్షురాలు అరుణ, పాల్గొన్నారు.



అడ్‌హక్ కమిటీ కన్వీనర్‌గా ఈవీ శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ 70ఏళ్ల పూర్వ విద్యార్థుల సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం కళాశాల ప్రాంగణంలోని కార్యాలయంలో సంఘ ప్రధాన కార్యదర్శి పడిశాల ఆనంద్ కుమార్ అధ్యక్షతన పూర్తిస్థాయి కమిటీని ఈ నెల 23న జరిగే జనరల్ బాడీ సమావేశంలో ఎన్నుకోనున్నట్లు తెలిపారు. అప్పటి వరకు పూర్వ విద్యార్థులందరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని, వివిధ పదవులకు ఆసక్తిగలవారు తమ పేర్లను అడ్‌హక్ కమిటీ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. అడ్ హక్ కమిటీ కన్వీనర్‌గా ఈవీ శ్రీనివాస్‌రావుతో పాటు, 18మంది సభ్యులను సంఘ గౌరవ అధ్యక్షుడు టీఎన్ స్వామి సమక్షంలో కార్యవర్గ సభ్యుల ఆమోదంతో నియమించారు. అనంతరం శ్రీనివాస్‌రావును సన్మానించారు. సందర్భంగా అడ్ హక్ కమిటీ కన్వీనర్ ఈ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, 70 ఏళ్ల చరిత్ర కలిగిన సాంకేతిక కళాశాలకు కన్వీనర్‌గా అవకాశం కల్పించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటుతో పాటు 70సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించి అందరినీ భాగస్వాములను చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎల్లయ్య, మధుసుధన్‌రావు, శంకర్, అక్షయ్‌కుమార్, మురళీధర్, భిక్షపతి, మహేందర్, కుమార్, సతీష్‌రెడ్డి, ఈ. శ్రీనివాస్, శ్యామ్, మధు, ఎంవీ సతీష్, వసంత్‌కుమార్, అజయ్, రాజ్‌కుమార్, విఘ్నేష్, వెంకన్న, శ్రీకాంత్, మనిష్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలోని దూడల మల్లికార్జునస్వామి అభివృద్ధికి ఆదివారం గోపనపల్లికి చెందిన క్రీ. శే మాచర్ల కొమురయ్య జ్ఞాపకార్థం వారి భార్య మల్లికాంబ కొడుకు, కోడలు బిక్షపతి -శోభ, గొల్లపల్లి రాములు-విజయ కొడుకులు కోడల్లు రాజు-సంధ్య, తిరుపతి-అమని,కీ.శే.ఆకుల సరోజన సమ్మయ్య జ్ఞాపకార్థం వారి కొడుకు కోడలు సతీష్-ప్రియాంక, ఆలయంలో మహానంది విగ్రహాన్ని దాతగా రూ.లు. 90116/- తొంబై వేల నుట పదహారు రూపాయలు అందజేశారు. అదే గ్రామానికి చెందిన కీ.శే లుకా రింగుల కొమ్మయ్య జ్ఞాపకార్థం ఆయన భార్య ఉప్పలమ్మ కొడుకు, కోడలు నర్సయ్య-కొమురమ్మ దంపతులు దాతగా ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా చావా (పల్లకి)రూ.లు 20,116 ఆలయ పునర్నిర్మాణం కోసం విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.



నూతన దంపతులను ఆశీర్వాదం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఎద్దు రాములు పెద్ద కుమారుడు చితేష్ వివాహ మహోత్సవానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి శుక్రవారం హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, వల్లెపు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పూలునాయక్, తేజావత్ బాలు, ఆబోతు అశోక్, ఏషబోయిన పురుషోత్తం, భూషబోయిన రాజు, ఆబోతు రాజు, దబెటి ఉపేందర్, బొల్లు మురళి, తొట్ల వెంకన్న, గొంది నాగేశ్వరరావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్ట్‌కు నిధులు కేటాయించడం హర్షనీయం

- నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న మామునూరు విమానాశ్రయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సాధించి ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి నిధులు కేటాయించడం హర్షనీయమని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య అన్నారు. ఆదివారం ఆ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మామునూరు విమానాశ్రయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ 1930లో నిజాంకాలంలో ఏర్పడిన మామునూరు విమానాశ్రయం1981వరకు సేవలందించిందని తెలిపారు. నాడు సిర్పూర్ కాగజ్‌నగర్ కాగిత పరిశ్రమ అభివృద్ధికి, వరంగల్ నగరంలోని ఆజంజాహి మిల్లు అభివృద్ధికి మామునూరు విమానాశ్రయం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. అనేక మంది ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు పర్యటనలు జరిపేవారని అన్నారు. ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి కావడం వల్ల ఇక్కడి ప్రజలకు ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు ప్రభుత్వాలు నిధులు కేటాయించడం శుభపరిణామమని, వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించి, పూర్తి చేసి రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సింగారపు బాబు మాట్లాడుతూ తెలంగాణలో హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరానికి ఎయిర్‌పోర్ట్ ద్వారా లాభం జరుగుతుందని, ఎంతోమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, ఎండి బషీర్, వల్లదాసు దుర్గయ్య, యార ప్రశాంత్ పాల్గొన్నారు.

మహిళ సాధికారతకు చర్యలు చేపట్టాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ



మహిళ సాధికారతకు ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం రామన్నపేట రఘునాథ్ నగర్‌లో ఐద్వా జిల్లా కోశాధికారి రంగరాజు విజయ అధ్యక్షతన జరిగిన సదస్సుకు జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ సాధికారత దిశగా చర్యలు చేపడుతామని చెబుతూనే కాలయాపన చేస్తున్నారని అన్నారు. మహిళ ఆత్మగౌరవంగా జీవించడం మా హక్కు అనే నినాదంతో ఈ ఏడాది మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో ప్రాతినిధ్యం వహించినప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎండీ శమిమ్, హేమలత, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
గిరిజన బాలిక వసతి అదనపు గదులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నర్సంపేట



బాలికల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ద్వారకపేట రోడ్డులోని గిరిజన బాలికల వసతి అదనపు గదులకు శంకుస్థాపన చేశారు. రూ.1.57కోట్ల నిధులతో అదనపు గదులు నిర్మాణం చేపట్టి మౌళిక వసతులు మెరుగుపర్చుతామని తెలిపారు. బాలికలు చదువుల్లో ప్రతిభను చాటుకోవాలని సూచించారు. హాస్టల్లోని వంటశాల, భోజనశాల, పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని వార్డెన్‌కు సూచించారు. కోతలు బెడద లేకుండా ఉండడానికి హాస్టల్లో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చింతల సాంబరెడ్డి, కర్నాటి పార్వతమ్మ, వీరారెడ్డి,కొల్లూరి మధుకర్ పాల్గొన్నారు.

చైతన్యవంతులైన మహిళల సేవలు అవసరం

నవతెలంగాణ-నర్సంపేట



చైతన్యవంతులైన మహిళల సేవలు సమాజానికి ఎంతో అవసరమని ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ 303 వరంగల్ ఎలక్ట్ గవర్నర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పట్టణంలోని వల్లబ్‌నగర్ మినీ స్టేడియంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవంలో వివిధ రంగాలలో సేవలందించిన పలువురి మహిళా ప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి కృషి చేస్తూ చైతన్య పర్చుతూ అంగన్‌వాడి రాష్ట్ర యూనియన్ అధ్యక్షురాలు నల్లా భారతి, చిన్నప్పటి నుండే పాలు పెరుగు అమ్ముతూ గ్రామీణ ప్రాంతంలో నుండి ఎంతో కష్టపడి రాజకీయ రంగంలో రాణిస్తూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ఉన్న కర్నాటి పార్వతమ్మ వైద్యరంగంలో తనవంతు సేవలందిస్తూ స్టేడియంలోని క్రీడాకారులకు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు సూచనలు అందిస్తూ వైద్య రంగంలో సేవలందిస్తున్న రజిత, నర్సంపేట స్టేడియంలో ప్రతిరోజు వాకింగ్ చేస్తూ 120కేజీల బరువు నుండి ఎంతో పట్టుదల కృషితో ప్రతిరోజు వాకింగ్ చేస్తే 60కిలో బరువు తగ్గిన ఆయేషను సన్మానించడం సముచితంగా భావిస్తున్నామని తెలిపారు. వివిధ రంగాల్లో పురుషులతో తీసిపోని విధంగా మహిళలు రాణించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆడెపు సదానందం, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి సంకినేని కృష్ణ, ప్రధానోపాధ్యాయులు కాంతారావు, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు మల్లేష్, అహ్మద్ పాష, నల్ల రాజశేఖర్‌రెడ్డి, సంతోష్, శ్రీధర్, నల్ల వీర ప్రతాప్ నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్ల పురోగతి పరిశీలన

హనుమకొండ పరిధి ఎస్‌బిహెచ్ కాలనీ, టిఎన్‌జీఓస్ కాలనీల్లో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-వరంగల్



హనుమకొండ పరిధి ఎస్బిహెచ్ కాలనీ, 64వ డివిజన్ పరిధిలోని టీఎన్జీఓస్ కాలనీలలో పన్ను వసూళ్ల తీరును ఆదివారం బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి పన్ను వసూళ్ల తీరును పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని, పన్ను చెల్లించని కమర్షియల్ రెసిడెన్షియల్ నిర్మాణాలకు నోటీసులు అందజేయడంతో పాటు సుదీర్ఘంగా పన్నులు చెల్లించని భవనాలకు ఇప్పటికే రెడ్ నోటీసులు అందజేసినట్టు తెలిపారు. పన్నులు చెల్లించని పక్షంలో ఆస్తులను సీజ్ చేయాలని కమిషనర్ ఆదేశించారు.ఈ సందర్భంగా పన్నులు చెల్లించిన యాజమాన్యాలకు కమిషనర్ రసీదులను అందజేశారు.

ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు ప్లాస్టిక్ ఎన్ఫోర్స్ మెంట్ తనిఖీ

హన్మకొండ పరిధి 63వ డివిజన్ విజిటేబుల్ మార్కెట్ ప్రాంతంలో ట్రేడ్ లైసెన్స వసూళ్ల తీరుతో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయించిన దుకాణాలకు విధించిన పెనాల్టీని కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్వహించిన విధానాన్ని పరిశీలించి మాట్లాడుతూ నిర్దేశించిన ట్రేడ్ లక్ష్యాలను వేగవంతంగా వసూళ్ల చేయాలని అన్నారు. ప్లాస్టిక్‌ను నియంత్రించే క్రమంలో సింగిల్ యూజ్‌ను అరికట్టాలని కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ టీంలను సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఆర్ఓ యూసూఫోద్దీన్, ఎస్ఐలు రవీందర్, వెంకన్న ఆర్ఐ నవనీత్ పాల్గొన్నారు.

విప్లవోద్యమ నాయకుడు 'రాయల'

నవతెలంగాణ-నర్సంపేట

రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడు రాయల చంద్రబోస్ అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలగంటి రాజేందర్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో పార్టీ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడు, (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీకి రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ నాయకునిగా కొనసాగుతూ పోరాటాలు చేపట్టారన్నారు. ఖమ్మం, వరంగల్, తూర్పు, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దల కాలం ప్రతిఘటన దళాల నిర్మాణానికి పునాదులు వేస్తూ తీవ్ర కృషి కొనసాగించారని గుర్తు చేశారు. రాయల సుభాష్ చంద్రబోస్ పోరాట స్ఫూర్తితో దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, ఐఎఫ్టీయు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లోని మహాసభకు తరలివెళ్లిన పద్మశాలీలు

వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే పద్మశాలీల మహాసభకు పద్మశాలీలందరూ విచ్చేసి విజయవంతం చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి అన్నారు. ఆదివారం పద్మశాలీ మహాసభకు తరలివెళ్లే వాహనాలను కొత్తవాడలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సెంటర్ వద్ద గుండు సుధారాణి జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు కీ.శే.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి గుండు సుధారాణి తోపాటు పద్మశాలి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్, కార్పొరేటర్లు గుండేటి నరేందర్, గుండు చందన పూర్ణచందర్, కార్యదర్శి గోరంటల రాజు, పోప జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్, విద్య విభాగం కార్యదర్శి నందాల చందర్ బాబు, మాజీ కార్పొరేటర్లు ఎలుగం సత్యనారాయణ పాల్గొన్నారు.

కాశిబుగ్గ : హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన అఖిలభారత పద్మశాలి మహాసభకు కాశిబుగ్గ ప్రాంతం నుండి పద్మశాలీలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ పట్టణ గౌరవ అధ్యక్షులు, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ మాట్లాడారు. మహాసభకు తరలి వెళ్లిన వారిలో అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ పట్టణ ప్రధాన కార్యదర్శి గోరంటాల రాజు నాయకులు వేముల నాగరాజు, వెలిశాల బాబు, డాక్టర్ మామిడి ఈశ్వరయ్య, గుర్రపు సత్యనారాయణ, అల్లి అజయ్ బాబు, అకేన వెంకటేశ్వర్లు, సామల వెంకటస్వామి, బొద్దుల కుమార్, ములుక సురేష్, క్యాతం రంజిత్, మార్త అంజనేయులు,తుమ్మ జన్నయ్య, సారంగపాణి, శ్రీధర్, రమేష్, అనిల్, సతీష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



చావా' చిత్ర ప్రదర్శనకు తరలిన విద్యార్థులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

చావా చిత్రాన్ని వీక్షించేందుకు యువత,పిల్లలు భారీగా తరలి వెళ్లారు. ఆదివారం వర్ధన్నపేట భారతి థియేటర్‌కు ఇల్లంద గ్రామానికి చెందిన సుమారు 350మంది యువకులు,పిల్లలు,మహిళలు తరలి వెళ్లారు. ఉచిత చిత్ర ప్రదర్శన చేపట్టడంతో అధిక సంఖ్యలో సినిమాకు వెళ్లారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ తనయుడు శంబాజి మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా చిత్రీకరించిన చావా సినిమాను విశ్వహిందూ పరిషత్,బభజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఉచితంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి, ఐత రవికుమార్, పెద్దూరి రాజుకుమార్, తాల్లపెల్లి రమేష్, జోగుల ఎల్లస్వామి, సట్ల రాజు, గడ్డం శ్రీనివాస్, మహంత్, రాకేష్ పాల్గొన్నారు.



పేద కుటుంబాలకు నాయకుల చేయూత

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన ఎండీ ఖలీల్, నిమ్మనబోయిన రమేష్ ఇటీవల మరణించగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం జిల్లా నాయకులు చోటు బాయ్ (సహదయ ఫౌండేషన్) ఇరు కుటుంబాలకు 50కిలోల చొప్పున బియ్యం అందించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ ఖలీల్ కుటుంబానికి రూ.2వేలు, రమేష్ కుటుంబానికి రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి, నాయకులు వలిపాషా,గజ్జెల సదయ్య, నాంపల్లి యాదగిరి, గుంటి కుమారస్వామి, మడత ప్రశాంత్, తీగల సునీతాగౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మరాజ్యం నవనిర్మాణ దిశగా ప్రభుత్వం

నవతెలంగాణ-పర్వతగిరి



ఇందిరమ్మ రాజ్యం నవనిర్మాణ దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం నవనిర్మాణ దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు,200 యూనిట్ల కరెంటు, రైతు సోదరులకు 500 బోనస్, రుణమాఫీ, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అనేక సంక్షేమ పథకాలు సంబంధ వర్గాలకు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చే దిశగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృషి చేస్తున్నారని అన్నారు. సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు అందేలా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పని చేస్తున్నారని తెలిపారు. మండలంలోని 33గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు ప్రతి అర్హునికి అందేలా అధికార యంత్రాంగం, పార్టీ శ్రేణులు నిరంతరం పని చేస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం | మార్చి 10, 2025 www.navatelangana.com

విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్రం అనుమతి హర్షనీయం

అందుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతినివ్వడం హర్షనీయమని, అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి తెలిపారు. విమానాశ్రయానికి సంబంధించిన భూసేకరణ విషయంలో వరంగల్ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకారం అందించడం అభినందనీయమన్నారు ఓరుగల్లువాసులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చిన సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా ప్రజల హదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను తీర్చిదిద్దడం కోసం సీఎం రేవంత్‌రెడ్డి కృతనిచ్చేయంతో ఉన్నారని తెలిపారు. సీఎం చలవతో రానున్న రోజుల్లో వరంగల్‌కు మహర్దశ రాబోతుందని రంజిత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



ఆటోలో మర్చిపోయిన బ్యాగ్ అందజేత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భీమారం నుండి కెయూ క్రాస్ రోడ్ వైపు నునావత్ శారద ఆటోలో వెళ్తుండగా, కెయూ క్రాస్ వద్ద ఆటో దిగిన తర్వాత ఆటోలో బ్యాగ్ మర్చిపోయిందని, కాకతీయ యూనివర్సిటీ సీఐ రవికుమార్ తెలిపారు. వెంటనే శారద కెయూ పోలీసు స్టేషనుకు వచ్చి ఫిర్యాదు చేసిందని, ఆ బ్యాగ్‌లో అర్థతులం బంగారు రింగ్, అర్థతులం బంగారు కమ్మలు, రూ.800నగదు బట్టలు ఉన్నాయని తెలిపింది. వెంటనే పోలీసులు స్పందించి, ఆ ఆటో కనిపెట్టి బాధితురాలికి బ్యాగ్‌ని అందించారు. ఆ ఆటో డ్రైవర్‌ను వెతికి పట్టుకున్న ఏఎస్ఐ లాయక్ అలీ ఖాన్, హెచ్ సి సుధాకర్, డబ్లుపిసిలు లహరి, మానస లను కెయూ సీఐ రవికుమార్ అభినందించారు.



ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇవ్వాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ మాదిగ

నవతెలంగాణ-దామెర

ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇవ్వాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రవికుమార్ మాదిగ అన్నారు. దామెర మండలంలోని అంబేద్కర్ సెంటర్లో ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇవ్వడం వల్ల డప్పు చప్పులతో నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను సవరించి గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగాల నోటిఫికేషన్స్ ఇవ్వడం వలన మాదిగ జాతి దాని ఉపకులాలు నష్టపోతున్నామని పూర్తిస్థాయిలో వర్గీకరణ1.2.3, కాకుండా ఏ.బి.సి.డి గా వర్గీకరణచేసిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికెషన్స్ ఇవ్వాలని నిరసిస్తూ డప్పు ప్రదర్శన నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దామెర గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వేల్పుల శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుమార్ మాదిగ, కొడకండ్ల చిరంజీవి మాదిగ, హరీష్ మాదిగ, గోవిందు యాకూబ్ మాదిగ, జైపాల్ మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

సుదర్శన్‌రావును కలిసిన 'రాజేష్‌కన్నా'

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ విద్య కమిషన్ తెలంగాణ బిసి విద్యార్థుల అభ్యున్నతికై వివిధ పాలసీలు తయారు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడానికి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి బిసి విద్య కమిటీలో సభ్యుడిగా ఆచార్య సర్గ సుదర్శన్‌రావు గంగ పుత్రను నియమించిన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్‌ఖన్నా హైదరాబాద్‌లో వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టుంగుటూరి రాజేష్ ఖన్నా మాట్లాడుచూ నిరుపేద గంగపుత్ర కులంలో జన్మించిన ఆచార్య సర్గ సుదర్శన్‌రావు గంగపుత్రను బి సి విద్య కమిటీలో అవకాశం కల్పించిన తెలంగాణ బిసి విద్య కమిషన్ చైర్మన్ విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ బిసి విద్యా కమిటీ కన్వినర్‌గా నియమితులైన ఆచార్య మురళి మనోహర్‌కు అభినందనలు తెలిపారు.



ఎండిపోయిన పంటల పరిశీలన

నవతెలంగాణ-ఎల్కతుర్తి

దేవాదుల కాలువ నీళ్లు అందక ఎండిపోయిన వరి, మొక్కజొన్న పంటలను సీపీఐ నాయకులు ఆదివారం పరిశీలించారు. మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో, కర్రే రాజు అనే రైతు వరి ఎకరం, రుద్రారపు బాబు కౌలు రైతు 2.20 వరి, మొక్కజొన్న, జూపాక రవీందర్ రైతు 2ఎకరాలు వరి, మొక్కజొన్న, పంటలను హనుమకొండ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు, నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి ఒక్క ఎకరానికి 30వేలు పెట్టుబడి పెట్టి నోట్లోకు వచ్చే సరికి నీళ్లు అందక మొక్కజొన్న, వరి పంటలు ఎండిపోతున్నాయి. అధిక ఎండలకు బావులలో బోర్లలో నీళ్లు అడుగంటి పోవడం వలన పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవాదుల కాలువ కింద ఉన్న గ్రామాలలో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎండిపోయిన పంటలకు సంబంధించిన వ్యవసాయ అధికారుల ద్వారా ఆయా గ్రామాలలో నష్టపోయిన పంటలను పరిశీలించి, రైతులకు తగు న్యాయం చేయాలని కోరారు. పండించిన పత్తి, మిర్చి, పసుపు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, జూపాక సదానందం, సాంబమూర్తి, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా పాముల రమేష్

నవతెలంగాణ-దామెర



ఎస్సీ జాయింట్ యాక్షన్ కమిటీ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా పాముల రమేష్‌ను నియమించారు. దామెర మండలంలోని పులు కుర్తి గ్రామానికి చెందిన రమేష్ ఎస్సీ వర్గీక రణకై అనేక ఉద్యమాలలో పాల్గొని ఉద్యమాలలో చేస్తున్న కృషిని గుర్తించి ఆయనను జిల్లా అధ్యక్షులుగా నియమించారు. తమ నియామకానికి కృషిచేసిన జాతీయ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ మామిడి సుదర్శన్, రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య, వైస్ చైర్మన్ నత్తి కోర్నేల్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ తమపై నమ్మకంతో అధ్యక్షుడిగా నియమించడం మరింత బాధ్యతను పెంచిందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో మాదిగ జాతికి వర్గీకరణకు పని చేస్తానని ఆయన అన్నారు.

ఆలయ పునర్నిర్మాణం కోసం విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలోని దూడల మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణం కోసం ఆలయ అభివద్ధి కమిటీకి ఆదివారం అదే గ్రామానికి చెందిన క్రీ. శే బొమ్మెర నర్సయ్య జ్ఞాపకార్థం వారి భార్య సమ్మక్క అల్లుడు కూతురు కవిత-నర్సయ్య రూ.5,116 విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మెన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

సమానత్వం, న్యాయం, దోపిడీ, వివక్ష రూపుమాపే వరకు..

మహిళా లోకం అలుపెరగని పోరాటాలు నిర్వహించాలి

ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రమాదేవి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి



స్త్రీ సమానత్వం కోసం పోరాటం చేద్దామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రమాదేవి అన్నారు. ఆదివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) హనుమకొండ నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పెద్దమ్మగడ్డ జ్యోతి బసునగర్‌లో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు ఆడప తార అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగునా హాజరైన ఎం.రమాదేవి మాట్లాడుతూ... మహిళలపై జరుగుతున్న దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పని గంటల తగ్గింపునకు, పని పరిస్థితుల మెరుగుకై, వేతనాల పెంపుకై, ఓటు హక్కుకై సుదీర్ఘ పోరాటల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 115 ఏండ్ల చరిత్ర ఉందని, అంతకన్నా ఎక్కువ చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా మహిళల పోరాటాలకు ఉందన్నారు. తరతరాల నుండి మన సమాజంలో ఆర్థిక అస మానతలు తీవ్రస్థాయిలో వేళ్ళూలుకొని ఉండటం మూలాన మహిళలు అవమానాలకు, హింసకు, దాడులకు గురౌతూనే ఉన్నారన్నారు. శాస్త్ర సాంకే తిక రంగాల్లో ఎంతో పురోగతిని సాధించామని అభివృద్ధి వైపునకు దూసుకుపోతున్నామని పాలకులు చెప్పుకుంటున్నప్పటికీ ఆడ పిల్లలపై, మహిళలపై అత్యాచారాలు పెరిగి పోతున్నాయని, మహిళకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానస, శ్రీదేవి, కృష్ణవేణి, రామ, శారదా, లచ్చమ్మ, కావ్య, రాధికా, యాదమ్మ కళ్యాణి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

గాండ్ల కులస్థుల సంక్షేమానికి కృషి చేస్తా

వరంగల్ ఎంపీ కడియం కావ్య

నవతెలంగాణ-ధర్మసాగర్



గాండ్ల కులస్తుల సంక్షేమానికి, వారి అభివద్ధికి అభ్యున్నతికి కృషి చేస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం పెద్ద పెండ్యాల ఆర్‌కే గార్డెన్స్‌లో అఖిల గాండ్ల తెలికుల సంఘం హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా రాణించినప్పుడే సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు. మహిళలు ఉద్యోగపరంగా, రాజకీయ పరంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అధ్యక్షుడు డాక్టర్ జక్కం సురేదర్ చేస్తున్న సామాజిక, సేవా కార్యక్రమాల వల్ల అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. గానుగ నూనెలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. గాండ్ల కులం అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తానని, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. తన ఎంపీ లాడ్స్ నుండి గాండ్ల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షులు అన్నపూర్ణ, రాష్ట్ర మహిళా ట్రెజరర్ పుష్పలత, జిల్లా మహిళా అధ్యక్షులు ఉమా, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాము, అధ్యక్షులు జక్కం సురేందర్, ప్రధాన కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

14.50 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

ఒకరి అరెస్టు

నవ తెలంగాణ ఎన్జీవోస్ కాలనీ



14.50కిలోల ఎండు గంజాయిని తరలిస్తున్న ఒక వ్యక్తిని కాజీపేట ఎక్సైజ్ పోలీసులు శనివారం అర్ధరాత్రి పట్టుకొని అతని వద్ద నుంచి సుమారు రూ.3,75వేల విలువ చేసే ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఒక సెల్ ఫోన్ కూడా స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిపై కేసును నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. కాజీపేట రైల్వే స్టేషన్, ఆటో స్టాండ్, కాజీపేట రైల్వే స్టేడియం పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరగడంతో అక్కడ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కాజీపేట ఎస్సై తిరుపతి, సిబ్బంది ఆ వ్యక్తిని పట్టుకొని ప్రశ్నించగా ఒడిస్సాకు చెందిన రమేష్‌నాయక్ అతను సుమారు 14.50 కిలోల గంజాయిని గుర్తు తెలియని వారి నుండి తీసుకొని పూణేకి వెళుతూ పూణేలో గుర్తుతెలియని వాళ్ళకి ఎక్కువ ధరకు అమ్ముకుంటాడని, అయితే కాజీపేటకు రాగానే అతను అక్కడ పోలీసుల తనిఖీలను గమనించి ట్రైన్ స్లో కావడంతో వెంటనే ట్రైన్ నుంచి దిగి అనుమానం రాకుండా బయటకు వచ్చేసి, అక్కడ తన వద్ద ఉన్నటువంటి బ్యాగ్‌ను దాచి, సమయం గడిచాక పరిస్థితులను బట్టి తిరిగి వేరే ట్రైన్ ద్వారా పూణేకు చేరుకోవడానికి పథకం వేసుకున్నాడు. ఆ క్రమంలో అక్కడికి వచ్చిన పెట్రోలింగ్ పార్టీ అనుమానాస్పదంగా ఉన్న అతన్ని పట్టుకొని విచారించగా అతని వద్ద ఉన్న బ్యాగులో తనిఖీలు నిర్వహించగా 14.50 కిలోల ఎండు గంజాయి ఉన్నట్లు దాని విలువ మూడు లక్షల 75 వేల రూపాయల ఉంటుందని సీఐ తెలిపారు.ఈ దాడులలో కాజీపేట ఎక్సైజ్ ఎస్సై తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, రవీందర్, పర్వీ లాలయ్య,అయూబ్ పాల్గొన్నారు.

రాజనీతి శాస్త్ర విభాగంలో సెమినార్ హాల్ నిర్మాణం ఆదర్శం

కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో పూర్వ విద్యార్థులు సొంత నిధులతో ఏర్పాటు చేసిన అల్యూమిని సెమినార్ హాల్‌ను ఆదివారం కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్ర విభాగపు అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ అధ్యక్షతవహించగా వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ విభాగంలో టీచర్స్, స్కాలర్స్, స్టూడెంట్స్ పూర్వ విద్యార్థులందరూ స్వయంగా గతంలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని ఆ సమావేశంలో నిర్ణయాలు తీసుకొని స్వయంగా ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం లేకుండా సొంత నిధులతో సెమినార్ హాల్‌ను నిర్మించడం కాకతీయ యూనివర్సిటీకి రాజనీతి శాస్త్ర విభాగం ఆదర్శనీయమని, ఈ విభాగంలో పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి వారికి వారే నిధులు సమకూర్చుకొని పని చేస్తూ ఉన్నారో, యూనివర్సిటీలో ఉన్న అన్ని విభాగాలు కూడా ఇదే రకంగా పూర్వ విద్యార్థుల సహాయంతో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు వారి సమస్యలను తన ముందు ఉంచగా వారికి అవసరమైన రూములు,కంప్యూటర్స్, ఫర్నిచర్ మొదలగు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ అంబేద్కర్ సూచనలకు అనుగుణంగా పే బ్యాక్ సొసైటీ అనే నినాదాన్ని అందుకొని పూర్వ విద్యార్థులందరూ ముందుకు రావడం అభినందనీయమని రాజనీతి శాస్త్రం తన స్వంత డిపార్ట్మెంట్ అయినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ డిపార్ట్మెంట్ అభివద్ధి కోసం తనవంతు సహకారం అందిస్తానని, విసి సహాయం తీసుకుని అధ్యాపకుల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ. మనోహర్, ప్రొఫెసర్, ఎస్.డి.ఎల్.సి.ఈ .డైరెక్టర్ ప్రొఫెసర్ బి. సురేష్‌లాల్, ఎసిపి జితేందర్‌రెడ్డి, రాజనీతిశాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ జి. కృష్ణయ్య, ప్రొఫెసర్ జి. వీరన్న, ప్రొఫెసర్ కె. రఘురాం రెడ్డి, ఆకులపల్లి మధు, డాక్టర్.హరిప్రసాద్, డాక్టర్.వడ్లకొండ సత్యనారాయణ,డాక్టర్. నాగరాజు వాడపల్లి, డాక్టర్..సారంగపాణి, డాక్టర్. ఇండ్ల నాగేశ్వరరావు, డాక్టర్.చిర్ర.రాజు, స్కాలర్స్ బి. నరసింహారావు, మాదాసి రమేష్, తాళ్లపల్లి నరేష్, అంకిల్ల శంకర్, కల్లెపెల్లి ప్రశాంత్, జి. సురేష్, కె. ప్రసాద్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లకిడే శివాజీ మనవరాలి నూతన వస్త్రఫల పుష్పాలంకరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు కక్కెర్ల రాజు, మార్క రజినికర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, రాష్ట్ర నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, పెద్దాపూర్ సొసైటీ ఉపాధ్యక్షులు అంబటి రాజస్వామి, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, పరకాల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ,మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, మాజీ మార్కెట్ చైర్మన్ బోరిగం స్వామి, మాజీ వైస్ ఎంపీపీ బుద్దం సాంబయ్య, పెద్దాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు మనోవర్ధన్, అక్కంపేట గ్రామ అధ్యక్షులు ముద్దం కష్ణంరాజు, అగ్రంపహడ్ గ్రామ అధ్యక్షులు మాదాసి ఏలియా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువతి చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

పెళ్లి కావడం లేదని మనస్థాపంతో యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రామకృష్ణాపురంలో చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు, ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రామకృష్ణపురానికి చెందిన బొంత కుమారస్వామికి ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. పెద్ద కూతురుకు వివాహం కాగా చిన్న కూతురు బొంత రమ్య(22) తల్లిదండ్రులతో వ్యవసాయ పనులకు వెళుతూ ఇంటివద్దే ఉంటుంది. ఈ మధ్యకాలంలో తల్లిదండ్రులతో తనకు పెళ్లి కావడం లేదని పదేపదే చెబుతూ బాధపడుతూ ఉండేది. దానితో తల్లిదండ్రులు సముదాయిస్తూ ఉండేవారు. కానీ రమ్య అదే పనిగా పెళ్లి గురించి ఆలోచన చేస్తూ తనకు పెళ్లి కాదు అని భావించి మనస్థాపంతో కుటుంబ సభ్యులు అందరూ పడుకున్న తర్వాత ఈనెల 7న రాత్రి పది గంటలకు ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగింది.ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పడంతో హుటాహుటిన తల్లిదండ్రులు 108లో ఎంజిఎం హాస్పిటల్‌కు తరలించారు. ఆనాటి నుండి చికిత్స పొందుతూ శనివారం రాత్రి 12గంటల పది నిమిషాలకు మృతి చెందింది. మృతురాలి తండ్రి కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని వివరాలు సేకరించి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం శవాన్ని వారి తల్లిదండ్రులకు అప్పగించామని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.



రంజాన్ పండుగను వైభవంగా జరుపుకోవాలి

మజీద్ అభికృద్ధికి కషి చేస్తా

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానుప్రసాద్

నవతెలంగాణ-వర్ధన్నపేట

రంజాన్ పండుగను వైభవంగా జరుపుకోవాలని, మసీద్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో మసీదులో ముస్లిం సోదరులతో కలిసి మసీదు అభివృద్ధిపై వారు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించారు. ఇల్లంద వాస్తవ్యుడైన వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్‌ను మస్జిద్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా త్వరలో జరిగే రంజాన్ పండుగ సందర్భంగా మస్జిద్ కమిటీ సభ్యులు భానుప్రసాద్‌ను పెయింటింగ్ వేయించాల్సిందిగా కోరారు. సానుకూలంగా స్పందించి మస్జిద్‌కు పెయింటింగ్ అయ్యే ఖర్చులు తానే స్వయంగా చెల్లిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మస్జిద్ కమిటీ సభ్యులు భానుప్రసాద్‌ను శాలువాతో సన్మానించారు.



భాగ్యలక్ష్మి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గిర్మాజీపేట ప్రాంతానికి చెందిన నెల్లుట్ల భాగ్యలక్ష్మి కుటుంబానికి ఆదివారం ఎల్లమ్మతల్లి దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తత్తరి లక్ష్మణ్ మాట్లాడుతూ గిర్మాజీపేటలోని శ్రీఎల్లమ్మతల్లి దేవాలయానికి నెల్లుట్ల భాగ్యలక్ష్మి అనేక సంవత్సరాలుగా పూజలు చేశారని గుర్తు చేశారు. ఆమె అకాల మరణం చెందడం బాధాకరమని, ఎల్లమ్మ తల్లి దేవాలయానికి ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఆలయ కమిటీ తరపున ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అభివద్ధి కమిటీ సభ్యులు ఈగ శంకర్, కుసుమ ఉమేష్, దాసరి రాజు, నెల్లుట్ల ఎల్లయ్య, తత్తరి రమేష్, మారాజా శ్రీకాంత్, భోగ నాగరాజు, ప్రతాపగిరి, గణేష్, దండు దయాసాగర్, రామ బాబురావు సలహాదారు బాబురావు, బండారి రమేష్, కుమారస్వామి, నెల్లుట్ల వేణు పాల్గొన్నారు.



మేడారంలో భక్తుల సందడి

నవతెలంగాణ-తాడ్వాయి

వనదేవతల దర్శనానికి భక్తులు భారీగా తరలిరావడంతో మేడారంలోని సమ్మక్కసారలమ్మ గద్దెల ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవుదినం కావడం భక్తులు వేలాదిగా దూర ప్రాంతాల నుండి భక్తులు తల్లుల దర్శనానికి పిల్లా పాపలతో తరలివచ్చారు. తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్గఢ్ మహారాష్ట్ర నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు.మొదట జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తల్లుల గద్దెలకు చేరుకొని పూలు,కుంకుమ, బంగారం, కొత్త బట్టలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారులు, ఆలయ పూజారులు సకల సౌకర్యాలు కల్పించారు.వేలాది మంది భక్తుల రాకతో ఆదివారం నాడు మేడారం పరిసరాలు భక్తులతో జనసంద్రంగా మారాయి.

గద్దెల ప్రాంగణం ట్రాఫిక్‌జాం.. వెంటనే సమస్య పరిష్కరించిన పోలీసులు

మేడారంలో వారాంతపు సెలవు కావడంతో సందర్శకులు ప్రైవేటు వాహనాల ద్వారా అధిక సంఖ్యలో తరలివచ్చారు. గద్దెల ప్రాంగణంలో వాహనాలు నిలవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీన్ని స్థానిక ఎస్సై నన్నుగంటి శ్రీకాంత్‌రెడ్డి పోలీసుల సహకారంతో వెంటనే సమస్యను పరిష్కరించారు. భక్తులు యథావిధిగా వనదేవతల దర్శనాలు కొనసాగాయి. గద్దెల ప్రాంగణం, గేట్ల వద్ద, రద్దీగా ఉండే ప్రదేశాల వద్ద పోలీసులను ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి అప్రమత్తం చేశారు.ఎలాంటి దొంగతనాలు అవమానించిన సంఘటన జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు వనదేవతల దర్శనం అనంతరం సమీపంలోని అటవీ ప్రాంతంలోకి వెళ్లి భోజనాలు ఆరగించి ఎవరి ఇండ్లకు వారు ప్రశాంతంగా చేరుకున్నారు.

ఇసుక లారీలను అంబట్‌పల్లి గ్రామస్తుల అడ్డగింత



నవతెలంగాణ-మహదేవపూర్

గోదావరి నుండి ఇసుకను స్టాక్ యార్డ్‌కు తరలించినా.. డబ్బులు ఇచ్చిన తర్వాతనే లోడింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ అంబటిపల్లి గ్రామస్తులు ఆదివారం ఇసుక లారీల లోడింగ్‌ను అడ్డుకున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి లారీకి రూ.340 చొప్పున ఇస్తానని ఒప్పుకున్న ఇసుక కాంట్రాక్టర్ కేవలం 300 లారీలకు ఇచ్చి, మళ్లీ ఇసుక క్వారీ ప్రారంభ కావడంతో ఇవ్వడం లేదన్నారు. విషయం తెలుసుకున్న టీజీఎండిసి పిఓ శ్రీకాంత్, ఎస్సై పవన్ కుమార్ చేరుకోని మాజీ సర్పంచ్ విలాస్‌రావు ఆధ్వర్యంలో గ్రామస్తులతో, ఇసుక క్వారీ కాంట్రాక్టర్‌తో సంప్రదింపులు జరిపారు. దీంతో వారు గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పడంతో తిగిరి యధావిధిగా లారీలు నడిపారు.

కాళేశ్వరంలో మహా సరస్వతీ పుష్కరాల పనులు ప్రారంభం



నవతెలంగాణ-కాళేశ్వరం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న మహా సరస్వతి పుష్కరాల పనులు ప్రారంభమయ్యాయి. మే 15 నుండి 26 వరకు పుష్కరాల పనులు వీఐపీ ఘాట్ ఆవరణంలో గుత్తేదారు శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో పుష్కర ఘాటు వద్ద ఆదివారం చెత్తాచెదరం తొలగించి పనులు ప్రారంభం చేశారు. ఈనెల 12న వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వం పనులను ముమ్మరంగా ప్రారంభం చేయనుంది.

పకడ్బందీ చర్యలు తీసుకోవాలి : మంత్రి

జిల్లా కేంద్రంలో పోలిస్ కాన్ఫరెన్స్‌హాల్ ప్రారంభం



నవతెలంగాణ - ములుగు

యువత మత్తు మాదకద్రవ్యాల బారిన పడకుండా, గంజాయి సరఫరా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి డాక్టర్ దనసరి సీతక్క తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో పోలిస్ కాన్ఫరెన్స్‌హాల్‌ను ఆదివారం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులతో సమావేశాలు నిర్వహించేందుకు ఈ హాల్ ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. మహిళలపై జరిగే నేరాలలో నేరస్థులతో కఠినంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో రోడ్డు భద్రత, మత్తు మాదక ద్రవ్యాలపై ప్రజలలో అవగాహన కలిగించేలా జిల్లా పోలీస్ యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పి మాట్లాడుతూ... ములుగు జిల్లాలో మహిళలపై జరిగే నేరాలను నివారించడంలో ములుగు జిల్లా పోలిస్ ముందుందని అన్నారు. అలాగే రోడ్డు భద్రతపై ప్రజలలో అవగాహన కలిగించేలా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మత్తు మాదక ద్రవ్యాల పై ప్రజలలో అవగాహన కలిగించేలా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసు నినాదాన్ని అనుసరిస్తూనే నేర స్తులతో మాత్రం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అడిషనల్ ఎస్పీ సదానందం, ములుగు డీఎస్పీ నలువాల రవీందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, ములుగు జిల్లా సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : మంత్రి సీతక్క

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులలో అన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, పనులను నిర్ణీత సమయం లోపు పూర్తి చేయాలని మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్‌తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మంత్రి మాట్లాడారు. గ్రామాల్లో చేపడుతున్న పనితో పాటు జిల్లా స్థాయిలో చేపడుతున్న పనులను నిత్యం పరిశీలించి నాణ్యతతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారి 100 కిలోమీటర్లు ఉండడంతో పాటు, గోదావరి పరిహక ప్రాంతం 100 కిలోమీటర్లు ఉందని, పలు ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల పనులు పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రాణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.సాగు నీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఐటీడీఏ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న మహా మేడారం జాతరను పురస్కరించుకొని చేపట్టనున్న పనులపై అధికారులు అంచనాలు తయారు చేయాలని సూచించారు. వేసవి అయిపోయే వరకు చేపట్టిన పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలలో మంచి నీటిని సరఫరా చేసే ట్యాంకులను శుభ్రం చేయాలని, ప్రతి చెరువు కుంటను సాగునీరు, తాగునీరుకు అనుకూలంగా ఉండేలా పనులు చేయాలని అన్నారు. ఆర్డిఓ వెంకటేష్, ఆంఅండ్‌బీ, పిఆర్, ట్రైబల్ వెల్ఫేర్, నేషనల్ హైవే, ఆర్ డ బ్లు ఎస్, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



- మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట
- వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు బహుమతుల ప్రదానం
- అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసాపత్రాలు అందజేత
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క







నవతెలంగాణ - ములుగు

మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల పథకాలు ప్రవేశపెడుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, అదనపు కలెక్టర్ సంపత్‌రావుతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభోత్సవం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఈ నెల 5, 6 తేదీలలో జిల్లాలోని మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో 16 రకాల క్రీడా పోటీలను నిర్వహించగా విజేతలకు మంత్రి సీతక్క బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో మహిళ లేనిదే లోకం లేదని, మహిళలతోనే ప్రపంచం ఉందని అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని అన్నారు. మహిళల హక్కుల సాధన కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారని వివరించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతో పాటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇందిరమ్మ మహిళ క్యాంటీన్ ఏర్పాటు చేశారన్నారు. దీంతో పాటు పెట్రోల్ పంపు, రైస్ మిల్లులు, సోలార్ పవర్ తయారీ, ఆర్టీసీ బస్సులతో పాటు పలు రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఆర్థికసాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో పురుషులతో సమానంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఇప్పటికే 37శాతం మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. మగబిడ్డతో సమానంగా ఆడబిడ్డకు హక్కులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళా సంఘాలకు ఎక్కడా లేనివిధంగా రూ.21వేల635 కోట్లతో మహిళా సంఘాల గ్రూపులకు నిధులు కేటాయించి పలు పథకాలలో భాగస్వామ్యం చేశామని అన్నారు. డ్వాక్రా గ్రూప్ మహిళలు ప్రతి నెల 5 లక్షల రూపాయల ఆదాయం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య, ఉపాధి వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని అన్నారు. ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ జిల్లా మంత్రితో పాటు మేమందరం మహిళలు శక్తివంతంగా ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమాన పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డీడబ్ల్యూఓ శిరీష, జిల్లా లోని వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, టిజిఓ జిల్లా కార్యదర్శి, మహిళా విభాగం అధ్యక్షురాలు మేడి చైతన్య, టీఎన్జిఓ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చర్యలు తీసుకోవడంలో కేంద్రం బీజేపీ ప్రభుత్వం విఫలమైందని మంత్రి సీతక్క అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వ హయాంలో మహిళలపై జరుగుతున్న వరుస ఘటనలపై ములుగు జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు కోటి ఆధ్వర్యంలో ఆదివారం ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి సీతక్క, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగులపాటి రితీష్‌రావు మాట్లాడారు. బీజేపీ అనుబంధ సంఘం ఏబీవీపీ నాయకుడు మధ్యప్రదేశ్ భోపాల్‌లో ఓ బాలికపై అత్యాచారం చేయగా దోషులను శిక్షిం చాల్సిన ప్రభుత్వమే కాపాడుతూ వాళ్లకు రక్షణ కల్పిస్తుందని ఆరో పించారు. ఎన్ఎస్‌యుఐ మొదలుపెట్టిన పోరాటానికి తన మద్దతు ఉంటుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్‌రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ జాతీయ నాయకులు మార్క అభినయ్‌గౌడ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు రాహుల్, గణేష్,శ్రీధర్, రాజ్ కుమార్, రేవంత్, ప్రవీణ్,వినయ్, చందు తదితరులు పాల్గొన్నారు.



అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్, జిల్లా అటవీ అధికారి నవీన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం అటవీ అధికారులు క్షేత్ర పరిశీలన చేపట్టారు. కాటారం, చిదినేపల్లి గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. వేసవి నేపథ్యంలో వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు, వాగులు, కుంటల్లో నీటి లభ్యతను పరిశీలించారు. నీటి లభ్యత లేని చోట ట్యాంకుల ద్వారా సాసర్ పిట్‌లో నీటిని నింపారు. అనంతరం గ్రామాల్లో అటవీ చట్టాలపై అవగాహన కల్పించారు. వన్యప్రాణులను వేటాడటం నేరమని, అడవుల్లో ఉచ్చులు అమర్చితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అడవిలో అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజలు, రైతులు సహకరించాలని సూచించారు. తునికాకు సేకరణ నిమిత్తం అడవిలో నిప్పు పెట్టవద్దని, మానవాళికి పెనుముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాటారం రేంజ్ అధికారి స్వాతి, డీఆర్వోలు సురేందర్నాయక్, శ్రీనివాస్, ఎఫ్ఎస్వ చంద్రశేఖర్, బీట్ అధికారులు సంజీవ్, మోనాకౌసర్, రాజేందర్, జయలక్ష్మి, బేస్క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 1998-1999 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానం చేశారు. 26 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గురువులు రాజయ్య, రామ్మోహన్, భిక్షపతి, ఐలయ్య, సోమేశ్వర్, మురళీధర్, హాజరయ్యారు. నాటి మధురానుభూతులు, తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారి నుండి దూరమైన విద్యార్థులకు, గురువులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తాటిపెల్లి శ్రీనివాస్, రాంబాబు, విజేందర్ శ్రీనివాస్ నరేందర్, దశరథం, రాజు సతీష్ కుమార్, శ్రీధర్, మహేందర్, యుగంధర్ సుమలత స్రవంతి, శ్రీవిద్య, ధనలక్ష్మి, మమత, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మొబైల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన నీదిగొండ సాదాకర్ అనే వ్యక్తి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై సుధాకర్ ఉత్తర్వులతో సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో టెక్ టీం సిబ్బంది లత మొబైల్ ఫోన్‌ని ట్రేస్ చేసి పట్టుకున్నారు. తిరిగి బాధితుడికి ఆదివారం అప్పగించారు. అనంతరం ఎస్సై సుధాకర్, స్టేషన్ సిబ్బందికి బాధితుడు కృ తజ్ఞతలు తెలిపాడు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని పలు గ్రామాల్లో రూ.20.20కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని రామన్నగూడెం తండాలో రామన్నగూడెం నుండి బుద్దారం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం తిరుమలగిరి నుండి జగ్గయ్యపేట వరకు బీటీ రోడ్డు, రేగొండలో సైడ్ డ్రైనేజీ, దమ్మన్నపేటలో కొత్తగా నిర్మాణం చేసిన జీపీ బిల్డింగ్‌ను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కనిపర్తి, నాగుర్లపల్లి, రేపాక, పొనగండ్ల, గూడెపల్లి, భాగిర్థిపేట, కొత్తపల్లిగోరి లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రేపాకలో రేపాక నుండి జోగయ్యపల్లి వరకు బీటీ రోడ్డు, పోచంపల్లిలో పోచంపల్లి నుండి దుంపిళ్లపల్లి వరకు బీటీ రోడ్డు, మడతపల్లిలో మడతపల్లి నుండి పొనగండ్ల వరకు బీటీ రోడ్డు, భాగిర్తిపేట పేటలో భాగిర్తిపేట నుండి రేగొండ వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుల్తాన్ పూర్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయానికి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30మంది కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.30,03,480 విలువైన చెక్కులను అందజేశారు. పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప వరం అని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎస్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, పీఏసీఎస్ చైర్మన్ నడి పెల్లి విజ్ఞన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, జిల్లా నాయకులు పున్నం రవి, మోడం ఉమేష్‌గౌడ్, పట్టెం శంకర్, నిమ్మల విజేందర్, రొంటల వెంకటస్వామి, అకుతోట తిరుపతి, కేశిరెడ్డి ప్రతాపరెడ్డి, ముద్దమల్ల రవి, గంగుల రమణారెడ్డి, బొజ్జం రవి, గొండె సురేష్, రాస ధర్మేందర్, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రమదాదేవి, యూత్ నాయకులు కోయిల క్రాంతి, పున్నం ప్రవీణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



రేపు కొండపర్తి గ్రామానికి గవర్నర్ విష్ణుదేవ్ రాక !

దత్తత గ్రామంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు

- గవర్నర్, మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సన్నాహాలు










నవతెలంగాణ-తాడ్వాయి

ఒకప్పుడు ఎవరికీ పట్టని గ్రామం. ఇప్పటికీ గ్రామానికి చేరుకోవడానికి సరైన దారిలేని దైన్యం. ఇది గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి పరిస్థితి. నిజంగా స్థానిక ఆదివాసీలకు ఒక వరం లాంటిదే. ఈ నెల 11న గవర్నర్ రాకతోనైనా కొండపర్తి గ్రామం దశ మారుతుందనే ఆశతో ఆయనకు స్వాగతం పలికేందుకు సంసిద్ధలవుతున్నారు. గత సంవత్సరం ఆగస్టు 31న తలెత్తిన ప్రకృతి విపత్తుకు అడవి వృక్షాలతో పాటు, పూర్తిగా ఇండ్లు కూలిపోయి గ్రామంలో కూడా నష్టం జరిగింది. అభివృద్ధికి దూరంగా ఉన్న ములుగు జిల్లా తాడ్వాయి మం డలం కొండపర్తి గ్రామాన్ని మంత్రి సీతక్క సహకా రంతో గవర్నర్ దత్తత తీసుకున్నారు. దీంతో అధి కార యంత్రాంగం దృష్టి సారించింది. జిల్లా కలెక్టర్ తోపాటు, ఐటీడీఏ పీవో, అధికారులు గ్రామంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కార్యచరణ ప్రారంభించారు. గవర్నర్ విష్ణుదేవ్ దత్తత తీసుకోవడంతో అధికారులు ఆ గ్రామంపై దృష్టి మర ల్చారు. గవర్నర్ కార్యాలయం సిబ్బంది ఇటీవల గ్రామానికి వచ్చి స్థానిక అధికారులతో కలిసి సమగ్ర సర్వే నిర్వహించారు. 324 మంది జనాభా ఉండగా, 68 కుటుంబాలు ఉన్నాయి. 185 మంది ఓ టర్లు ఉన్నారు. గ్రామంలో సరైన రథాలు లేవు ము రుగునీటి కాలువల నిర్మాణం జరగలేదు. జాతీయ రహదారికి మూడు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ గ్రామానికి రవాణా మార్గం సరిగా లేదు. విద్యా వైద్యం ఉపాధి వ్యవసాయం మహిళా సాధికారత తదితర సమస్యలన్నీటిని అధికారులు గుర్తించారు.

రెండు కమిటీ భవనాల నిర్మాణం

అధికార యంత్రాంగం ఇప్పటికే కార్య చరణ ప్రారంభించింది. ఈనెల 11న గవర్నర్ విష్ణుదేవ్, మంత్రి సీతక్క చేతుల మీదగా ప్రారంభోత్సవాలు ఉన్నాయి. దీంతో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రూ.70 లక్షలతో రెండు కమ్యూనిటీ భవన నిర్మాణాల పనులు సాగుతున్నాయి. బహుళ ఉపయోగ భవనం నిర్మించి పూర్తిగా అందుబాటు లోకి తీసుకొచ్చారు. ఇందులో మసాలా తయారీ కేంద్రం, టైలరింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. కుట్టు మిషన్లు, అంబ్రైడరింగ్ మిషిన్లు, మిర్చి తయారు చేసే కారంపొడి మెషిన్లు ఏర్పాటు చేశారు. వీటిలో గ్రామంలోని మహిళలు, పురుషులకు ఉపాధి కోసం శిక్షణ ఇవ్వనున్నారు. విస్తరాకుల తయారీ, టైలరిం గ్, అల్లికలు, శానిటరీ వస్తువులు, మసాలాలు త యారీపై శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామంలో రూ.68 లక్షలు వెచ్చించి రెడ్కో సంస్థ నుంచి ప్రతి ఇంట్లో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించనున్నారు. గ్రా మంలో అందరికీ 64 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించను న్నారు. గ్రామంలో అన్ని వీధుల్లో సిమెంట్ రోడ్లు, మురుగునీరు కాలువల నిర్మాణం చేపట్టనున్నారు. ఈనెల 11న మంగళవారం కొండపర్తి గ్రామంలో గవర్నర్ పర్యటించి నిర్మించిన వాటిని ప్రారంభోత్సవాలు చేస్తారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.

వైద్య సిబ్బంది రూ.95వేల ఆర్థికసాయం



నవతెలంగాణ-గోవిందరావుపేట

పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ప్రాజెక్టునగర్ సబ్ సెంటర్ ఏఎన్ఎం కె సురేఖ గత నెల 27న గుండెపోటుతో మృతిచెందిన విషయం విధితమే. ఆ దివారం బాధిత కుటుంబానికి పస్రా పీహెచ్‌సీ వైద్యాధికారి మధు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందరూ కలిసి రూ.40 వేలు, వైద్య ఆరోగ్యశాఖలోని ఐఎన్‌టియుసి -3194 యూనియన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఫయాజ్ మోహిద్దిన్, ములుగు జిల్లా అధ్యక్షుడు వంగేటి వెంకటేశ్వర్లు, కోశాధికారి చింతమల్ల వినోదర్ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆధ్వర్యంలో సుమారు రూ.55 వేలు మొత్తం రూ.95000 ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీపీఎంఓ బెల్లంకొండ సుధాకర్ రెడ్డి, రిటైర్డ్ హెచ్ఈఓ, కత్తి మొగిలి పి భూపాల్ రెడ్డి, ఎస్‌యుఓజె సురేష్ బాబు, హెచ్ఈఓ సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, రిటైర్డ్ ఏపిఎంఓ మురారి, స్థానిక ఆరోగ్య కార్యకర్తలు సరోజన, సుజాత, వెంకటమ్మ, జంపయ్య శ్రీనివాస్ ఆశాలు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని పీఏసీఎస్ కార్యాలయంలో ఆదివారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చె క్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 64మంది లబ్ధిదారులకు రూ.64,7,424విలువైన చెక్కుల ను అందజేశారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభి వృద్ధి చేస్తున్నట్లు. తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఆర్ఐ రహీముద్దీన్ పాషా, సొసైటీ మాజీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న, మాజీ ఎంపీపీ కావటి రవీం దర్, తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా...?

- మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి

నవతెలంగాణ-చిట్యాల

గత ప్రభుత్వ హాయంలో తెగిన చెరువులకు తట్టెడు మట్టి పోయే లేదని నిధులు మంజూరు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే తెగిన చెరువుల మరమ్మత్తులు చేసి చెరువుల కింద రైతుల పంట పొలాలు వేసుకునేలా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా ? అనిబీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి విమర్శించారు. ఆదివారం చిట్యాల మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో తిరుపతి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీలు అమలు పరిచిందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నిరతరం శ్రమిస్తున్నారని అన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి కొమురయ్య, మండల ఉపాధ్యక్షులు దొంతి రాంరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొట్ల రవి, నాయకులు పోలోజు సంతోష్ , జూకల్ గ్రామశాఖ అధ్యక్షుడు సూర్య నరేందర్, నాయకులు కావటి మల్లయ్య, రాజమౌళి, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

3వ మహాసభలు విజయవంతం చేయాలి

తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతి, కుడమేత సరస్వతి పిలుపునిచ్చారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి వారు మాట్లాడారు. ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ అలుపెరగని పోరాటం చేసిందని, ఇప్పటికి చేస్తూనే ఉందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆకాంక్ష నెరవేరలేదన్నారు. రాష్ట్రాన్ని బడాబూర్జువా పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టి పబ్బం గడుపుతున్నారని తెలిపారు. ప్రశ్నించే గొంతులపై కొత్త కొత్త చట్టాలు ప్రయోగిస్తున్నారని అన్నారు. ఈ తరుణంలో ప్రజాస్వామిక తెలంగాణకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ మహిళ ప్రజా సంఘాల నాయకురాలు బూడిద లావణ్య, లెంకలపల్లి లక్ష్మి, గన్నారపు మల్లిక, బల్ల సునీత, చింతల రజిత, ఎద్దు పుష్ప, జంబూజి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

మరో నాలుగు ట్రిప్పులు పెంచాలి

నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

పాలకుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ వాడుకలోకి తేవడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ లో ప్రయాణికులు కూర్చోవడానికి బల్లలు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడంతో ప్రజలకు సౌకర్యంగా ఉంది. కాగా పాలకుర్తి నుండి హనుమకొండకు ప్రజలకు అందుబాటులో బస్సులు నడుస్తుండగా పాలకుర్తి నుండి జనగామకు నడుస్తున్న బస్సులలో అదనంగా నాలుగు ట్రిప్పులు పెంచినట్లయితే సౌకర్యంగా ఉంటుందని ప్రయాణికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల లోపు ఈనాలుగు ట్రిప్పులు బస్సు అదనంగా నడిపినట్లు అయితే బాగుంటుంది. జనగామ డిపో మేనేజర్ ఇందుకు అనుగుణంగా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

నేడు జిల్లాలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విస్తృత పర్యటన

- ఎండిన పంట పొలాల పరిశీలన

నవతెలంగాణ-జనగామ



జిల్లాలో ఎండిపోయిన పంటలను నేడు జిల్లాలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పర్యటించి పరిశీలించనున్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి నీళ్ల లేక ఎండిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యాన్ని నింపనున్నారు. అనంతరం జనగామ మండలంలో పలు గ్రామాలలో ఎండిన పంటలను పరిశీలించిన అనంతరం జిల్లా సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో ఆపార్టీ శ్రేణులతో జిల్లా ప్రజా ఉద్యమాల పరిస్థితులపై చర్చించనున్నారు. అనంతరం రఘునాథ్‌పల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్ మండ లాలలోని గ్రామాలలో ఎండిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి పలు విషయాలను తెలుసుకోనున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మూగ కనకారెడ్డి ఈసందర్భంగా తెలిపారు.



స్వేచ్ఛ సమానత్వం దోపిడి విముక్తికై మహిళలు ఉద్యమించాలి: సీఐటీయూ

నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

ప్రపంచవ్యాప్తంగా మహిళలు తమ హక్కుల కోసం పోరాడిన మహిళలు తమభారాన్ని తగ్గించుకున్నారని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మహిళల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో మహిళా కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ యుగాలు, తరాలు మారినప్పటికీ అనేక ప్రాంతాల్లో మహిళలు వివక్షతకు గురవుతున్నారని తెలిపారు. మహిళల వీరనారి మణులైన మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు గుర్తు చేశారు. దేశంలో మహిళలు, పిల్లలపై హింస ఆందోళన కలిగించే స్థాయికి వెళ్ళిందన్నారు. సగటున ప్రతి 15 నిమిషాలకు ఒక అత్యాచారం మహిళలపై జరుగుతుందన్నారు. కమ్యూనిస్టుల చైతన్యంతో ఆనాడు పోరాటాలు నిర్వహించి మహిళలకు ఓటు హక్కు, కార్మిక చట్టాల సాధన లాంటి అనేక హక్కులు నాడు సాధించుకున్నారని వివరించారు. ఆధునిక కాలంలో మహిళలు మళ్లీ బానిసత్వంలోకి నెట్టి వేయబడుతున్నారని తెలిపారు. వరకట్న వేధింపులు, అత్యాచారాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం వల్ల నేటి ఆధునిక విధానాలను తెలియజేస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో మహిళలు తమ హక్కుల కోసం దోపిడి రహిత సమాజం కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో లక్ష్మి, పుష్ప, ఉపేంద్ర, ఎల్లమ్మ, లక్ష్మి, సుశీల, లక్ష్మి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ఆరోపణలు అర్ధరహితం

నవతెలంగాణ-పాలకుర్తి



బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు ఖండించారు. ఆదివారం మండల కేంద్రంలో గల సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మహబూబాబాద్ జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, జనగామ జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ మోహన్ గాంధీ నాయక్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న కోవర్టు వ్యవస్థను నిర్మూలించకుండానే బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో అర్థం లేదన్నారు. ఆరోపణలు చేసే ముందు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీలోనే నాయకులు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిలపై రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌కి ఫిర్యాదు చేస్తే బీఆర్ఎస్ నాయకులు కుట్రలు చేసి ఫిర్యాదులు చేయిస్తున్నారని ఆరోపించడం సబబు కాదన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని విమర్శించి ప్రతిపక్ష పార్టీలనే టార్గెట్ చేస్తూ విమర్శలు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగదన్నారు. ప్రతిపక్షాలపై విమర్శలకు స్వస్తి పలికి పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు మాచర్ల ఎల్లయ్య, నరసింహనాయక్, దయాకర్, శ్రీకాంత్ గౌడ్, రంగు కుమార్, రామోజీ, దొంతమల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా రేషన్ బియ్యం పట్టివేత

- ఎస్సై క్రాంతి కిరణ్
- 136 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

నవతెలంగాణ-పెద్దవంగర:



అక్రమంగా నిల్వ ఉంచిన 136 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు మండల పరిధిలోని లొట్ల బండ తండా, కొరిపల్లి గ్రామాల్లో నిర్వహించిన సోదాల్లో రూ.ఐదు లక్షల విలువచేసే 136 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిద్దిపేట జిల్లా, జైదాపూర్ మండలం, వట్టిపల్లి గ్రామానికి చెందిన గుగులోతు రాజు, పెద్దవంగర మండల పరిధిలోని బావోజీ తండా కు చెందిన ధరావత్ కోట్ల, నల్లగొండ జిల్లా, గుండ్లపల్లి మండలం, ద్రాయగూడెం గ్రామానికి చెందిన మేకల నాగయ్య, హైదరాబాద్ జిల్లా కొత్తపేట కు చెందిన ఐతే కృష్ణ అను నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసుకుని బియ్యం, డీసీఎంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు పరీక్ష ఫలితాలు నిలిపివేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగే వరకు తెలంగాణలో విడుదల చేయబోతున్న ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని, ఒకవైపు ఎస్సీ వర్గీకరణ ఆకాంక్షను నెరవేర్చాం త్వరలో అసెంబ్లీలో చట్టం చేస్తామని చెప్పానే వర్గీకరణ లేకుండానే గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేయడం ఏంటని..? ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రకారమే తెలంగాణలో ఉద్యోగాల ఫలితాలను విడుదల చేయాలని, అప్పటివరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా విడుదల చేస్తున్న ప్రకటన నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ టీజీపీఎస్సీ ప్రకటనను నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గండి సురేష్, మాదిగ ప్రజాప్రతినిధులు పుర ప్రముఖులు, సింగపురం జగన్, ఘన్‌పూర్ ఎక్స్ జడ్పీటీసీ మారపాక రవి, ఘనపూర్ ఎక్స్ జడ్పీటీసీ గుర్రం యాదగిరి, జిల్లా సీనియర్ నాయకులు గండి యాదగిరి, మాజీ సర్పంచ్‌లు షాడ కుమార్, సంజీవ, కుంటి రాంచెందర్, ప్యాట రాజు, గట్టగళ్ల శ్రీహరి , ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ శ్రేణులు నల్ల ఉపేందర్, గండి కరుణాకర్ గట్టగల బాబు, గట్టగళ్ళ నవీన్, రాగళ్ళ ఎల్లేశ్, మేడ శ్రీనివాస్, గట్టగళ్ల అనిల్, బర్రె కరుణాకర్, వంశీ, వివిధ రాజకీయ పక్షాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 13న రైతుల ధర్నాను జయప్రదం చేయండి

- ఎండిన పంటపొలాలు సందర్శించిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-లింగాలఘనపురం



ఈ నెల 13న కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ పిలుపు ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని సిరిపురం గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ బృందం ఎండిన పంట పొలాలను సందర్శించారు. మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్ అధ్యక్షతన సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ ముఖ్యతిదిగా హాజరై మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి శ్రమించి వ్యవసాయం చేస్తుంటే నీరు అందక పంట పొలాలు నీరు లేక దెబ్బతిన్నాయని, భూమి మొత్తం పగుళ్ల పట్టిన పరిస్థితి ఉందన్నారు. దేవాదుల ప్రాజెక్టు నుండి ప్రభుత్వం నీటిని అందించకపోవడం వలన వరి పంటలు రైతులకు చాలా నష్టం జరిగిందని, నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం అందించి రైతులను రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు మండలంలోని అన్ని గ్రామాలలో పాల కేంద్రంలో పాలు పోసే రైతులకు ఆరు నెలలుగా బిల్లులు రావడంలేదని ఇబ్బందులు పడుతున్నారని, వారికి పాల బిల్లు వస్తేనే వారి కుటుంబంలో చిన్నచిన్న అవసరాలకు ఉపయోగపడతాయన్నారు. కాని ప్రభుత్వం తక్షణమే స్పందించి వారికి బిల్లులు వచ్చే విధంగా చూడాలని, రైతులను ఆదుకొని ఎడల గ్రామాల వారిగా ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. జనగామ జిల్లా వ్యవసాయ జిల్లాగా ఉంది. ఈజిల్లాకు దేవాదుల ప్రాజెక్టు నుండి అన్ని మండలాలకు నీటిని అందించి తక్షణమే రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలన్నింటిని తక్షణమే అమలు చేయాలన్నారు. ఈనెల 13న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు తూటి దేవదానం, చెన్నూరు ఉప్పలయ్య, మబ్బు ఉప్పలయ్య, ఎండి అతీయ సుల్తానా, శాఖ కార్యదర్శి కృష్ణమూర్తి దుర్గి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీలు స్పందించి బ్రిడ్జి నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలి



- ఐద్వా పట్టణ నాయకురాలు బూడిది రజిత

నవతెలంగాణ-జనగామ

కాంగ్రెస్ ఎంపీ శ్యామల కిరణ్ కుమార్‌రెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాలు బూడిది రజిత డిమాండ్ చేశారు. అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆదివారం 44వ రోజు బూడిద రజిత ప్రారంభించారు. ఈదీక్షలో చిట్యారి మల్లమ్మ, ప్రజ్ఞాపూర్ పోచమ్మ, బూడిద ప్రశాంత్, నల్ల అండాలు తదితరులు కూర్చున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్పందించి అండర్‌పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చాలన్నారు. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఎంపీ, అధికారులు స్పందించి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ న్యాయమైన పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. ఇక్కడ మొత్తం మహిళలు ఉదయం లేచి మున్సిపల్, హోటల్‌లో పని చేసుకుని రాత్రి పూట ఇంటికి కాలినడకన తిరిగి వస్తుంటారని చెప్పారు. ఇక్కడ ఉండే ప్రజలు, దళితులు, మైనార్టీలు మహిళలు రోజువారిగా పని పనిచేసుకుంటూ జీవనం సాగిస్తారన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం కోసం గత రెండు నెలలుగా దీక్షలు చేస్తున్నప్పటికిని ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా అధికారుల స్పందించి అండర్ ప్రాసెసింగ్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

పండుగ వాతావరణంలో బీఆర్ఎస్ విజయోత్సవ సభ

- ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం
- ఇంటింటి ప్రచారం నిర్వహించాలి
- మాజీ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి



పండుగ వాతావరణన్ని తలపించే విధంగా బీఆర్ఎస్ ఆవిర్భావ విజయోత్సవ సభను నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల శ్రీసోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల సందర్భంగా వరంగల్‌లో భారీ బహిరంగ సభను లక్ష మందితో నిర్వహిస్తున్నామని తెలిపారు. భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతున్నారన్నారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఇప్పటినుండే ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలను భారీగా తరలించేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా పాలనను అందించడంలో ఘోరంగా విఫలమయ్యాయని తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా ప్రజలు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలను నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సాగునీరు లేక పంటలు ఎండిపోతుంటే పాలకులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రజలకు అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్, ఈదూరి ఐలయ్య, తీగల దయాకర్, మాజీ జడ్పీటీసీలు పుస్కూరి శ్రీనివాసరావు, మంగళంపల్లి శ్రీనివాస్, రంగు కుమార్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ మోహన్ గాంధీనాయక్, నాయకులు దొంతమల్ల గణేష్, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, మాచర్ల ఎల్లయ్య, మాటూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం

- గూగుల్ మీట్ ద్వారా ఆదేశించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్ లు, మున్సిపల్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలతో గూగుల్ మీట్ నిర్వహించి ఎల్ఆర్ఎస్‌పై అవగాహన పరిచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గూగుల్ మీట్ ద్వారా ఎల్ఆర్ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మున్సిపల్ వార్డులలో గ్రామపంచాయతీలలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎల్ఆర్ ఎస్ పై ప్రజలకు అవగాహన పరచాలని తెలిపారు. ఎల్ఆర్ ఎస్ 2020 లో 10వేలు చెల్లించిన వారితో పాటు, గతంలో లే అవుట్ చేసి 10 శాతం ప్లాట్లు విక్రయించుకొగా మిగతా 90 శాతం ప్లాట్లకు మార్చి 31 లోగా ఎల్ ఆర్ ఎస్ చేసుకుంటే ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ వర్తిస్తుందని తెలియజేయాలని చెప్పారు. ఎల్ఆర్ ఎస్ పై సభలు, సమావేశాలు పెట్టి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈగూగుల్ మీట్‌లో ఆర్డీవోలు వెంకన్న, గోపిరామ్, జిల్లా పంచాయతీ అధికారిణి స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పట్టణ, గ్రామీణ ప్రణాళిక శాఖ అధికారి వీరస్వామి, ఎంపీడీవోలు తహసీల్దార్‌లు, పంచాయతీ సెక్రెటరీ లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డిని కలిసిన సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-పాలకుర్తి

అమెరికా పర్యటన ముగిం చుకుని హైదరాబాద్‌కు చేరుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో గల ఎమ్మెల్యే స్వగృహంలో తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ వర్రె వెంకన్నలు కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



రాజకీయాల్లో రాణిస్తున్న ముదిరాజ్‌లు

- ఆర్మీ మాజీ వైద్యులు కల్నల్ డాక్టర్ భిక్షపతి ముదిరాజ్

నవతెలంగాణ-పాలకుర్తి



75 సంవత్సరాలుగా అవమానాలు భరిస్తూ, రాజకీయాలకు దూరంగా ఉన్న ముదిరాజ్‌లు నేడు రాజకీయాల్లో రాణిస్తున్నారని ఆర్మీ మాజీ వైద్యులు కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఓంసాయి ఆసుపత్రిలో డాక్టర్ భిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన 75 సంవత్సరాల్లో ముదిరాజ్‌లు రాజకీయాలకు దూరంగా ఉండటంతో పాటు అన్యాయాలకు, అవమానాలకు గురయ్యారని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, డిప్యూటీ కౌన్సిల్ చైర్మన్ బండ ప్రకాష్, ముదిరాజ్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ లతోపాటు ముదిరాజ్ నాయకుల పోరాట ఫలితమే ముదిరాజ్‌లకు రాజకీయాల్లో గౌరవ దక్కిందని తెలిపారు. గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి వరకు రాజకీయ రంగాల్లో ముదిరాజ్‌లు ఎదిగారన్నారు. ముదిరాజ్‌ల సమస్యలపై చట్టసభల్లో ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు ముదిరాజుల గొంతుకై అండగా నిలుస్తున్నారన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో ముదిరాజ్‌లు ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్సై పవన్ కుమార్

నవతెలంగాణ-పాలకుర్తి



వేసవి దాహార్తిని తీర్చేందుకే బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్సై దూలం పవన్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల బస్టాండ్‌లో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వావిలాల గ్రామానికి చెందిన గంట రవీందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఈఎంఈఓ పోతుగంటి నర్సయ్య, ఎస్సై మేకల లింగారెడ్డి, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఎడవెల్లి సోము, ఎలుమకంటి సందీప్, వనం నరేష్, శీల లింగయ్య, కూనబోయిన కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుల్ రాజ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు



బహిరంగ సభను జయపద్రం చేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఈ నెల 16న స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో జరిగే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్ కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆదేశానుసారం మండలం లోని రామచంద్రగూడెం, జీడికల్, గుమ్మడవెల్లి, బండ్లగూడెం, లింగాలఘనపురం గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు (శివకుమార్) ఆధ్వర్యంలో తాజా మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిసర దిలీప్‌రెడ్డి , జీడికల్ దేవస్థాన చైర్మన్ మూర్తి, మండల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈసమావేశాల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ యువజన, మహిళా, సోషల్ మీడియా నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. అనంతరం మండల పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఒక్కో బూత్‌కు ముగ్గురు ఇన్‌ఛార్జ్‌లను వేసుకుని ప్రతి బూత్‌కు 150మందికి తగ్గకుండా బహిరంగ సభకు వచ్చేలా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారీగా జన సమీకరణతో వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల, గ్రామ పార్టీ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, ఆయా గ్రామశాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ రాక

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సోమవారం స్టేషన్ ఘనపూర్‌కు వస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న పార్టీ ప్రత్యేక సమావేశానికి వారు వస్తున్నట్లు తెలిపారు. సీపీఐ(ఎం) పార్టీ నూతన కార్యదర్శిగా ఎన్నికైన తదుపరి ఈప్రాంతానికి రావడం మొదటిసారి. పార్టీ శ్రేణులు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. జాన్ వెస్లీతో పాటు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, రాష్ట్రకమిటీ సభ్యులు, జిల్లా కార్యవర్గం వస్తున్నట్లు వివరించారు.

బంజారా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షునిగా కిషన్ నాయక్ నియామకం

నవతెలంగాణ-కొడకండ్ల



బంజారా హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా అధ్యక్షు నిగా మండలంలోని రామేశ్వరం గ్రామానికి చెందిన భూక్య కిషన్ నాయక్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ నాయక్ ఒక ప్రకటనలో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా బంజారా హక్కుల కోసం పోరాటం చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్‌నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షుడు భూక్య వెంకట్ నాయక్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు జాటోతు రాహుల్‌నాయక్, నరసింహనాయక్, నాగరాజునాయక్, రాములనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పొలాలకు నీరందించాలి.. లేదంటే ఉద్యమిస్తాం



నవతెలంగాణ-బచ్చన్నపేట

పొలాలకు నీరందించాలని, లేదంటే ఉద్యమిస్తామని రైతులు హెచ్చరించారు. నీటి కోసం మండలానికి చెందిన రైతులు ధర్నా నిర్వహించారు. ఈసం దర్భంగా బచ్చన్నపేట మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్నా గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపడంలో విఫలమైందని, అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని ఆరోపించారు. పుష్కలంగా నీరు ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని, లేదంటే జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వడ్డేపల్లి మల్లారెడ్డి, ఎండీ.అజీమ్, హరిప్రసాద్, ముసిని రాజు, కరిగే కరుణాకర్, నూకల నరసింహారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాధ, బొమ్మెన ఆంజనేయులు, షాబీర్, రాజనర్సు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని సముద్రాల గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ భీం రావ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ ఆదివారం నిర్వహి ంచారు. సమసమాజ నిర్మాణ స్థాపనకు ప్రజలందరూ తోడ్పాటు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో బౌద్ధ భిక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ సభ్యులు, పాల్గొన్నారు.



నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
సోమవారం | మార్చి 10, 2025 | www.navatelangana.com

ప్రపంచ క్రికెట్ ఛాంపియన్‌షిప్ మనదే

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రపంచ క్రికెట్ ఛాంపియన్స్ ట్రోఫీ మనదే అని రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు ఆకాంక్షించారు. ఆదివారం దుబాయ్‌లో జరగనున్న ఫైనల్ పోరులో న్యూజిలాండ్‌తో తలపడనున్న ఇండియన్ క్రికెట్ టీమ్ విజయం సాధించాలన్నారు. . జాతీయ జెండాను ప్రదర్శిస్తూ భారత జట్టుకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం అంకితభావంతో ఆడే ఆటగాళ్లతో దుబాయ్ లో పరుగుల సునామీ రావడం ఖాయమన్నారు. బౌలింగ్, బ్యాటింగ్‌లోనే కాకుండా ఫిల్డింగ్‌లో సైతం మన ఆటగాళ్ళు అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు. ఈటోర్నీలో ఒక్క మ్యాచ్ లోనూ ఓటమెరుగని మన టీమ్ ఛాంపియన్స్ ట్రోఫీతో ఇండియాకు రావడం తధ్యమన్నారు. ఈకార్యక్రమంలో పిట్టల రామారావు, కోడారి నాగేందర్, ఆకుల కిషోర్, పిట్టల చంద్రశేఖర్, కూన వేణు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-బయ్యారం:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. 1972-73 వ సంవత్సరంలో 10వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారం పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో ఆనాటి వారి గురువులు తిరుమల వెంకటరెడ్డి, పోటు నారాయణ, రావు మోహనచారిలను సన్మానించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ దేవేంద్ర చారి, పూర్వ విద్యార్థులు వి.సాంబశివరావు, ఆర్‌పీ ప్రసాదరావు, కత్తి ఉమామహేశ్వరరావు, ఎస్.సాంబశివరావు, వేమిశెట్టి చంద్రశేఖర్, సుధారాణి, సరోజిని, అమత, బి.రాంబాబు, ఎస్.వెంకటేశ్వర్లు, సీహెచ్. నరోత్తమ్‌రెడ్డి, వనం రామారావు, బాబురావు, కె.వెంకటేశ్వర్లు, జారే బిక్షం తదితరులు పాల్గొన్నారు.

మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలి

- ఐద్వా పట్టణ కార్యదర్శి, శాగంటి భాగ్యమ్మ పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహిళలు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని హైదరాబాద్ పట్టణ కార్యదర్శి చాగంటి భాగ్యమ్మ పిలుపునిచ్చారు ఆదివారం 30 వార్డులోని గుండ్లకుంట కాలనీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి మీసాల స్వరూప అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన ఐద్వా పట్టణ కార్యదర్శి చాగంటి భాగ్యమ్మ మాట్లాడుతూ దేశంలో మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ మహిళలకు రక్షణ కరువైందని, రోజురోజుకు మహిళలపై హత్యలు, హత్యాచారాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న మణిపూర్‌లో మహిళలపై జరిగిన హింసకాండనే దీనికి ఉదాహరణ అన్నారు. ఈసమాజంలో మహిళలను వస్తువుల అడ్వర్‌టైజ్‌మెంట్‌కు మాత్రమే ఉపయోగిస్తున్నారని, సర్వ సమాజంలో సగభాగం ఉన్నామనే విషయాన్నే మర్చి పోయారన్నారు, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నప్పటికీ మహిళలకు రక్షణ కల్పించుటలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు, రాబోయే రోజుల్లో మహిళల రక్షణ కోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు, అనంతరం అంగన్‌వాడీ, ఆయా తలారి శైలజను, ప్రైవేట్ ఉపాధ్యాయురాలు గద్దల సరిత, బొల్లంపల్లి ఎల్లమ్మలను ఘనంగా సన్మానించారు, అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు, ఈకార్యక్రమంలో కందిపాటి సైదమ్మ, దుద్దెల సుజాత, దాసరి లలిత, బొల్లంపల్లి సువర్ణ, బొల్లంపల్లి గౌతమి, కాంపాటి లక్ష్మి, చీపిరి స్వప్న, ఎస్‌కే.ఆఫ్రిన్, పూల లావణ్య, పాక మౌనిక, పాక చిన్న మౌనిక, రాణి, కాంపాటి లక్ష్మికోర్ని ఎలేంద్ర, దుడ్డెల సునీత, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు హక్కుల రక్షణ కోసం పోరాడాలి

- గిరిజన సామజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుగులోత్ కిషన్ నాయక్ గిరిజన సామాజిక ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, అంబేద్కర్ వాది ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ మహిళల కోసం మహిళా దినోత్సవం ప్రకటించి 115 సంవత్సరాలు అవుతున్నా గాని రాజ్యాంగం లో మహిళలకు ప్రత్యేక చట్టాలు, పథకాలు ఉన్నా గాని నేటికీ అమలు కావడం లేదన్నారు . మహిళల మీద అత్యాచారాలు, అసమానతలు, దౌర్జన్యాలు, మహిళలు అంటే వివక్షత ఇంకా నేటికీ కొనసాగుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని విద్యా పరంగా అభివృద్ధి పథంలో కొనసాగాలని గొప్పగా ఎదగాలని, ఎదిగి తమ హక్కుల కోసం దోపిడీ వివక్షత లేని, అసమానతలు లేని, సమాజం కోసం పోరాటంలో ముందుకు సాగాలని, మహిళలకు మగవారితో సమానంగా గౌరవం కోసం పోరాటం చేయాలని కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమం ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సమన్వయ కర్త భూక్యా స్రవంతి, కుసుమ వసంత సారథ్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు, బాలబాలికలకు పాటలు, నృత్య పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పాల్గొన్న వారికి కిషన్ నాయక్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖలలో ఉద్యోగినిలు గుండు సులోచన, బానోతు పున్నమి, ప్రతుషా, భూక్యా జ్యోతి, భారతి, సావిత్రి, లకావత్ విజయ, బాలబాలికలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో.. ఉచిత మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళ డిగ్రీ కళాశాల యందు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. చాగంటి ప్రభాకర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పార్సంది రామయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం పూలే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరిస్తూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూనే సంఘం తన సామాజిక బాధ్యతగా గత మూడు సంవత్సరాల నుండి మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, గురుకుల పాఠశాలలో, ఆశ్రమ పాఠశాలలో, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, జూనియర్ కళాశాలలు వాటి యందు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి సుమారు 3000 మంది విద్యార్థులకు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం, అంబేద్కర్ భావాజాలంతో నడుచుకునే డాక్టర్ల బృందం చే నిర్వహిస్తున్నామని చెప్పారు. చాగంటి ప్రభాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ప్రస్తుత పరీక్షల సీజన్‌లో వాతావరణం మార్పుల దృష్ట్యా, విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమని, అందుకోసం సంఘపక్షాన ఉచిత మెడికల్ క్యాంపులో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈమెడికల్ క్యాంపు డాక్టర్ నేతవత్ వెంకన్న నాయక్, ప్రముఖ గైనకాలజిస్ట్, డాక్టర్ బి.సురేందర్ నాయక్, ప్రముఖ డెంటల్ డాక్టర్ బీడీఎస్, ఎండీఎస్ డాక్టర్ డీఎస్ రజితనాయక్ డెంటల్ సర్జన్, కాస్మెటలోజిస్ట్, డాక్టర్ సురేందర్, సూపర్ స్పెషాలిటీ డెంటల్, కాస్మోటోలాజి హాస్పటల్ యాజమాన్యం, మహబూబాబాద్ వారు పాల్గొని 200 మంది విద్యార్థినిలకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ భద్రు నాయక్, జిల్లా కార్యదర్శి లు దాసరి మహేందర్, బోడ యాకూబ్ నాయక్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాధవీ లత, అధ్యాపక బృందం కె.ప్రపుల్ల, సోమేశ్వరి, కళాశాల మెడికల్ సిబ్బంది అనూష, నీల తదితరులు పాల్గొన్నారు.

పల్లి గింజ గొంతులో ఇరుక్కుని బాలుడు మృతి

నాయకపల్లిలో విషాదం..

నవతెలంగాణ-గూడూరు

పల్లి గింజ గొంతులో ఇరుక్కుని గుండెల అక్షయ్(18) నెలల బాలుడు మృతి చెందిన సంఘటన నాయకపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గుండెల వీరన్న కుమారుడు గుండెల అక్షయ్ కళ్ళ ముందు ఆడుకుంటూ పల్లి గింజ నోట్లో వేసుకోగా గొంతుకలో ఇరుక్కుపోయి శ్వాస రాకపోవడంతో అస్వస్థతకు గురికాగా వెంటనే గమనించిన స్థానికులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందడంతో నాయకపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదన పలువురుని కలిచి వేసింది

కొండలమ్మ దేవాలయంకు బీటీ రోడ్డు నిర్మాణం కల నెరవేరేనా..!





- కంకర పరిచి బిల్లు రాక చేతులెత్తిసిన కాంట్రాక్టర్
- ఉగాదికి పెద్ద ఎత్తున మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు
- జాతరకు వచ్చే భక్తులకు, వాహనదారులకు తప్పని తిప్పలు

నవతెలంగాణ-గార్ల:

మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలో ఉన్న కాకతీయ కాలంనాటి అద్భుత కట్టడమైన కొండలమ్మ దేవాలయం ఉంది. చారిత్రాత్మకంగా ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈదేవాలయంలో ప్రతి ఏటా ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ జాతరకు సమీప గ్రామాలకు చెందిన ప్రజలతోపాటు, పరిసర మండలాలకు చెందిన ప్రజలకు కోరిన కోరికలు తీర్చే కొండలమ్మ దేవతకు మొక్కులు చెల్లించేందుకు వస్తూ ఉండటం ఆనవాయితీగా వస్తుంది. కాని "అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఈకొండలమ్మ దేవాలయంకు బీటీ రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోతుంది". గత ప్రభుత్వ హయంలో మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియా పట్టుదలతో 2022-23 సంవత్సరంకు సంబంధించిన డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా రూ.80 లక్షల వ్యయంతో శేరిపురం బీటీ రోడ్డు నుండి కొండలమ్మ దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి సరిగ్గా సుమారుగా 18 నెలలు అవుతుంది. శంకుస్థాపన చేసిన తరువాత వెంటనే అసెంబ్లీ ఎన్నికలు కోడ్ రావడంతో పనులు నిలిచి పోగా, కొంతకాలం వరకు రోడ్డు పై కంకర పరిచారు. అతరువాత పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడం అసంపూర్తిగా వదిలివేసిన పనులు నాటి నుండి నేటి వరకు కంకర తేలిన రోడ్డు, శంకుస్థాపన చేసిన శిలాఫలకం ఈమార్గం గుండా ప్రయాణించే ప్రజలను వెక్కిరిస్తూ ఉంది. సంబంధిత కాంట్రాక్టర్ కంకర పరిచి, బిల్లులు రాలేదని మధ్యలో రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా వదిలివేయడంతో ప్రజలకు, ప్రయాణికులకు శాపంగా మారింది. శంకుస్థాపన చేసి 18 నెలలు గడుస్తున్నప్పటికీ ఈరహదారిపై బీటీ రోడ్డు నిర్మాణానికి పరిచిన కంకర తేలిన రోడ్డుపై శేరిపురం, పినిరెడ్డిగూడెం, మాదారం, నగరం, బాలాజీ తండా, సీతంపేట,పూమ్యతండా, గార్ల తదితర ప్రాంతాలకు వెళ్లే అనేకమంది వాహనాదారులు, ప్రజలు, పశువులు సైతం అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

ఒక్క వైపు తేలిన కంకర..మరోవైపు పెద్ద పెద్ద గుంటల రోడ్డు

ఈప్రాంతం గుండా దేవాలయంతో పాటు, అనేక ప్రాంతాలకు వెళ్లే ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వ హయాంలో ఏజెన్సీ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో నాడు ఎంపీగా ఉన్న ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ కృషితో ఐటిడిఏ నిధుల ద్వారా గార్ల బీటీ రోడ్డు నుంచి బాలాజీ తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణం ఎన్నో సంవత్సరాల క్రితం చేపట్టారు. ప్రస్తుతం ఆ రోడ్డు దెబ్బతిని కంకర తేలి, పెద్దపెద్ద గుంటలుగా ఏర్పడి పినిరెడ్డిగూడెం మీదుగా వెళ్ళే ప్రయాణికులు నరక యాతన అనుభవిస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా జాతరకు పోచారం క్రాస్ రోడ్డు నుండి వచ్చే వాహనాలు, భక్తులు అధికసంఖ్యలో వస్తారు. కాబట్టి ఈరోడ్డు కు మరమ్మత్తులు చేపట్టాలి

జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పేనా..?

ఈనెల 30వ తేదీ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు రోజుల పాటు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో ఎడ్లబండ్ల ప్రభలతో సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగిస్తూ జాతర వేడుకలను భక్తుల కోలాహలాల నడుమ ఘనంగా నిర్వహిస్తారు. ఈజాతరకు గార్ల, డోర్నకల్, బయ్యారం, మాదారం, కామేపల్లి, కారేపల్లి తదితర మండలాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో హాజరవుతారు. మూడు వైపుల రోడ్డు తో పాటు, దేవాలయంకు వెళ్ళే రహదారిపై కంకర తేలిన రోడ్డుతో జాతరకు వచ్చే వేలాదిమంది భక్తులు, ప్రజలు, సందర్శకులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక చొరవ తీసుకుని కొండలమ్మ దేవాలయంకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని భక్తులు, ఈప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ విభాగం డిఈఈ వాసును ఫోన్ లో వివరణ కోరగా .కొండలమ్మ దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు అనేక సార్లు చెప్పడం జరిగిందని తెలిపారు.

జాతరలోగా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలి



కొండలమ్మ దేవాలయంలో ఆలయ కమిటి ఉగాది పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. జాతర మరో ఇరవై రోజులు మాత్రమే ఉండటంతో యుద్ధ ప్రాతిపాదికన బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి. పోచారం క్రాస్ రోడ్డు నుండి పినిరెడ్డిగూడెం, నగరం, బాలాజీ తండ వరకు కంకర తేలి గుంటల మయంగా ఉన్న రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి.

-మల్లెల నాగమణి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు

అనేక సార్లు మాజీ ఎమ్మెల్యే హరిప్రియా దృష్టికి తీసుకువెళ్ళి నిధులు మంజూరు చేయించాం



కాకతీయుల కాలం నాటి కొండలమ్మ దేవాలయంకు ఎన్నో దశాబ్దాల కాలంగా సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియా దృష్టికి తీసుకువెళ్ళి నిధులు మంజూరు చేయించడం జరిగిందని కాని 18 నెలలు గడుస్తున్నా బీటీ రోడ్డు నిర్మాణం చేయక, కంకర తేలిన రోడ్డుతో జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. కాబట్టి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, సంబంధిత అధికారులు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలి.

-తాజా మాజీ సర్పంచ్, సునావత్ జ్యోతి

నేటి నుండి13వ జాతీయస్థాయి తెలుగు ఆహ్వానిత నాటక పోటీలు

నవతెలంగాణ-తొర్రూర్

చైతన్య కళా సమాఖ్య గత 40 సంవత్సరాలుగా తొర్రూర్ పట్టణంలో నాటకోత్సవాలను నిర్వహిస్తూ ఈసంవత్సరం 13వ జాతీయ స్థాయి తెలుగు ఆహ్వానిత నాటక పోటీలను ఈనెల 10, 11, 12, 13, 14 తేదీలలో ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నామని సమాఖ్య అధ్యక్షులు మన్నూరి ఉమా, ప్రధాన కార్యదర్శి సుంకరనేని పినాకపాణిలు ఆదివారం తెలిపారు. రంగస్థలం మరుగున పడిపోతున్నటువంటి ఈకాలంలో చైతన్య కళా సమాఖ్య ఈనాటుకోత్సవాలను తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ, చలనచిత్ర, టీవీ, రంగస్థలం అభివృద్ధి సంస్థ తొర్రూరు వ్యాపార, వాణిజ్య రంగాల సౌజన్యంతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి కళాకారులు, కళా సంస్థలు మంచి ఇతి వృత్తమైన నాటక ప్రదర్శనలు ఇవ్వడానికి విచ్చేస్తున్నారని వారు తెలిపారు. ఈకార్యక్రమానికి తొర్రూర్, పరిసర గ్రామ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రేక్షకులు, కళాభిమానులు అందరూ పాల్గొని నాటకోత్సవాలను జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరి నాగేశ్వరరావు




నవతెలంగాణ-బయ్యారం:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సీపీఐ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల మూడవ మహాసభలు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈమహాసభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని, రైతు భరోసా కూడా అమలు కాలేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వరి సాగు ఈసారి రైతులకు రబీ పంట ఆశాజనకంగా లేదని, రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని వారిని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మండల నూతన రైతు సంఘం అధ్యక్షులుగా మందనపు రాజు, కార్యదర్శిగా బందెల కళింగ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈసమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేక వీరన్న, సీపీఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, గంగనబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పెరిగిన సాధారణ ప్రసవాలు

నవతెలంగాణ-చిన్నగూడూరు



ప్రభుత్వ ఆసుపత్రిలోనే మహిళలకు సురక్షితమైన కాన్పులు జరుగుతున్నాయని వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. శనివారం ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విస్సంపల్లి గ్రామానికి చెందిన పాకా రమాదేవికి ఎలాంటి ఆపరేషన్ అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కాన్పు జరిగిందని ఆదివారం ఉగ్గంపల్లి పీహెచ్‌సీ డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. ఇలా చాలామందికి సాధారణ కాన్పులే జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు రోగులకు అందుతున్నాయని, మహిళలు ప్రసవాల కోసం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. గర్భం దాల్చిన మొదటి నెల నుంచి ప్రసవం వరకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకుంటే మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రవీణ్‌కు సురక్షితమైన కాన్పు చేశారని మండల ప్రజలు, మహిళా కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో వేద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏయ్ రిక్షా.. పిలుపేది..?



- పస్తులతో కార్మికులు
- కనుమరుగవుతున్న గూడు రిక్షాలు

నవతెలంగాణ-తొర్రూర్

గతంలో బంధువులు, స్నేహితులు తమ ఊరికి వస్తున్నారంటే ముందుగానే బస్టాండ్‌కు, రైల్వేస్టేషన్‌కు చేరుకొని వారిని గూడు రిక్షాలు ఎక్కించి ఇంటికి తీసుకు వెళ్లేవారు. రిక్షా కార్మికులు సైతం ఆబంధువులతో పిచ్చా పాటీ కబుర్లు చెప్పు కుంటూ, వారివారి ఊరు విశేషాలు చెప్పుకుంటూ గమ్యస్థానానికి చేరుకునేవారు. అదేవిధంగా అత్యవసర సమయంలో ఆసుప త్రులకు, ప్రభుత్వ కార్యాలయాలకు సకాలంలో చేరుకోవాలన్నా ఈరిక్షాలు అందుబాటులో ఉండేవి. అయితే నేటి ఆధునిక సమాజంలో వచ్చిన మార్పుల్లో రిక్షా కనుమరుగవుతూ రిక్షా కార్మికులకు ఆదరణ కరువైంది. ఆటోలు, ద్విచక్ర వాహనాల రాకతో రిక్షా కార్మికుల జీవన చిత్రం కడు దయనీయంగా మారింది. పనులు లేక దీక్షా కార్మికుల డొక్కలు ఎండుతున్నాయి. ఒకప్పుడు తొర్రూర్ పట్టణ కేంద్రంలో 250 నుంచి 300 రిక్షాలు ఉండేవి. కాని నేటి కంప్యూటర్ యుగంలో రిక్షాలు ఎక్కేందుకు ప్రయాణికులు మొగ్గుచూపడం లేదు. దీంతో కార్మికులకు జీవనోపాధి కరువవవడంతో గూడూ రిక్షాలను తొలగించి బతుకు చిత్రాన్ని మరోవైపు మార్చుకుంటున్నారు. ప్రస్తుతం తొర్రూర్ పట్టణంలో గూడురిక్షాలు లేకపోవడం గమనార్హం. ఉదయం నుంచి సాయంత్రం వరకు రోజంతా ఎండలో ఎండి పనుల కోసం నిరీక్షించి సాయంత్రానికి వాడిపోయిన ముఖాలతో కార్మికులు ఇంటికి చేరుకుంటున్నారు. ప్రస్తుతం వారి పరిస్థితి కుటుంబం కూడా గడిచే పరిస్థితి లేదు.

పనులు వెతుక్కుంటున్న కార్మికులు..

ఒకప్పుడు పట్టణంలో ఒక వెలుగు వెలిగిన ఈ కార్మికులు నేడు పొట్ట చేత పట్టుకొని పనుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఏయ్ రిక్షా... అనే పదం నేటి పట్టణాల్లో వినిపించడం లేదు. ఒకప్పుడు పట్టణాల్లో, నగరాల్లో ఎక్కడినుండి ఎక్కడికి పోవాలన్నా ఈ గూడు రిక్షాలే ప్రధాన రవాణా సాధనాలు. ఏయ్ రిక్షా అనే పిలుపు వినపడగానే పదుల సంఖ్యలో వచ్చి రిక్షా కార్మికులు వారిని చుట్టుముట్టి ఎక్కడికి వెళ్లాలండి అంటూ ఆప్యాయంగా అడిగేవారు. ఆతరువాత రెక్కలు ముక్కలు చేసుకుని సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చేవారు. అప్పట్లో రోజుకు రూ.200 పైగా సంపాదించేవారు. దీంతో వారి కుటుంబీకుల ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉండేది.

కనుమరుగవుతున్న రిక్షావాలాలు..

గతంలో తొర్రూర్ పట్టణంలో 250 నుండి 300 వరకు రిక్షాలు ఉండేవి. నేడు 30 రిక్షాలు మార్కెట్‌లో ఉన్నాయి. రానురాను ఆటోల రంగ ప్రవేశంతో రిక్షాల వైపు కన్నెత్తి చూసేవారు కరువయ్యారు. ఈవాహనాల సంఖ్య పెరగడంతో రిక్షావాలాల కష్టాలు రెట్టింపు అయ్యాయి. క్రమ క్రమంగా రిక్షాలు పూర్తిగా కనుమరుగవుతున్నాయి. మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా జీవనోపాధి కోసం రోజు మొత్తం వేచి చూసి పనులు ఉన్న రోజున కొంతవరకు సంతోషంగా, లేని రోజున నిరాశ నిస్పృహలతో ఇండ్లకు చేరుకుంటున్నారు. కుటుంబ పోషణ కోసం రిక్షావాలాలు పడరాని పాట్లు పడుతున్నారు. ఎన్నో దశాబ్దాలుగా రిక్షాలనే నమ్ముకుని జీవిస్తున్న ఇటువంటి కార్మికులకు ప్రభుత్వం రుణాలు ఇచ్చి వారికి ఏదో ఒక రకంగా ఉపాధి కల్పించాలని రిక్షా కార్మికులు కోరుతున్నారు.

ఆదరణ కరువైంది..



చిన్నప్పటినుండి రిక్షా కార్మికుడిగా జీవిస్తున్నాను. ఆటోలు వచ్చిన తర్వాత గూడు రిక్షాలకు ఆదరణ లేకుండా పోయింది. అప్పట్లో ప్రయా ణికులను ఒక చోటి నుండి మరో చోటికి తీసుకొని వెళుతుంటే ఎంతో ఆనందంగా ఉండేది. ఆ రోజులు పోయాయి. బేరాలు లేకపోవడంతో గూడ్స్ రిక్షాగా మార్చి గోడౌన్‌లో ఉన్న వస్తువులను దుకాణాలకు, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నాం.

-భాధావత్ వెంకన్న, రిక్షా కార్మికుడు


ప్రభుత్వం ఆదుకోవాలి



గత 30 సంవత్సరాలుగా రిక్షా నడుపుతూ జీవిస్తున్నాను. అప్పట్లో ఎక్కడికి వెళ్లాలన్నా ప్రయాణికులు రిక్షా అని పిలిచే వారు. ఇప్పుడు ఆ పిలుపే కరువైంది. దీంతో కూలికిట్టక గూడు రిక్షా తొలగించి గూడ్స్ రిక్షాగా మార్చుకోవడం జరిగింది. ఎండలకు బేరాలు సరిగా లేవు. రిక్షా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి.

-జల్లి నరసయ్య, రిక్షా కార్మికుడు

సంక్షేమ పథకాలు అందించాలి..



20 సంవత్సరాలుగా రిక్షాను నమ్ముకొని జీవనం సాగిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేదలైన పరీక్షా కార్మికులకు అందించాలి. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేసి ఆదుకోవాలి.

-రామ్ కోటి, రిక్షా కార్మికుడు

ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు వెంటనే తీర్చాలి

- యూనియన్ గౌరవ అధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్



ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ అనుబంధ హెయిర్ బస్ యూనియన్ డ్రైవర్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. ఆర్టీసీ హెయిర్ బస్ డ్రైవర్ల యూనియన్ సమావేశం ఆదివారం ఎన్టీఆర్ స్టేడియంలో వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించగా సమావేశానికి ముఖ్య అతిథిగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న పాల్గొని అనేక సమస్యల పైన మాట్లాడుతూ రాష్ట్రంలో హెయిర్ బస్ డ్రైవర్లు చాలాకాలంగా తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని వారికి కనీసం పీఎఫ్, ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు కూడా లేని పరిస్థితులలో డ్రైవర్లు పనిచేస్తున్నారన్నారు. వారికి గౌరవ వేతనం పెంచి వెంటనే వారి సమస్యలు, డిమాండ్లను తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా కుమ్మరి కుంట్ల నాగన్న, అధ్యక్షులుగా పాక చంద్రశేఖర్, కార్యదర్శిగా శ్రావణ్, ఉపాధ్య క్షులుగా దొంతు రవీందర్, కోశాధికారిగా కొమరవెల్లి, సహాయ కార్యదర్శిగా వెంకటేష్‌లను ఎన్నుకున్నారు. ఈకమిటీ రాబోయే రెండు సంవత్సరాలు హెయిర్ బస్ డ్రైవర్ కార్మికుల హక్కుల కోసం వారి ప్రయోజనాల కోసం కృషి చేస్తుందన్నారు.

రామాలయంలో వైభవంగా సుదర్శన హోమం

- భక్తులకు మహా అన్నదానం

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానం మరిపెడ బంగ్లాలో స్వామివారి జన్మ నక్షత్రం (పునర్వసు నక్షత్రం) సందర్భంగా శుక్రవారం సుదర్శన హోమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టార్ ఆధ్వర్యంలో పంచామృతాలతో స్వామివారికి అభిషేకం, అర్చలు చేశారు. సకల జీవకోటి సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని చేపట్టిన పూజా కార్యక్రమాలకు భక్తజనం తరలివచ్చి అత్యంత భక్తి ప్రవత్తులతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్, మాజీ ఉప సర్పంచ్ గంట్ల రంగారెడ్డి, సెక్రెటరీ, కోశాధికారి ఉల్లి శ్రీనివాస్, వెంపటి వెంకటేశ్వర్లు, బోడ రూప్ల నాయక్, కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి, గర్రెపల్లి సత్యనారాయణ, గూడూరు నాగేశ్వర్ రావు, గర్రెపల్లి జానకి రాములు, పువ్వాడ నరసయ్య వంగవీటి భద్రయ్య, సంక నాగయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం మార్చి 10, 2025

బహుజన రాజకీయ పోరాటం చేయాలి

ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు

నవతెలంగాణ - ములుగు

ఎస్సీ, ఎస్టీ, బీసీల ఐక్యత ద్వారానే బహుజన రాజకీయ పోరాటం చేయాలని కుల సంఘాల ఐక్య వేదిక సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకుల పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రం రిటైర్డ్ ఉద్యోగుల భవన్‌లో సామాజిక న్యాయ వేదిక నాయకులు పాల్గొని అభివాదం చేశారు. జిల్లా అధ్యక్షులు పొరిక శ్యామల్‌నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీల ఐక్యత ద్వారానే బహుజన రాజ్యం వస్తుందని అన్నారు. బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాడపు దేవేందర్, కుమ్మరి రఘు ముదిరాజ్, పద్మశాలి సంఘం కంద కట్ల సారయ్య, మున్నూరు కాపు సంఘం రాణా ప్రతాప్, పేరక సంఘం వక్కల నర్సయ్య, పెట్టెం మల్లికార్జున్ యాదవసంఘం మర్రి గట్టయ్య, సింగరబోయిన సమ్మయ్యయాదవ్, ఎల్పుల బుచ్చన్నయాదవ్, ముస్లిం నాయకులు ఎండి యాసిన్, లంబాడీ సంఘం నుంచి బాలాజీ నాయక్, మాదిగ సంఘం నుండి దూడపాక రాజేందర్, వడ్డెర సంఘం నుండి గండి కోట వెంకట్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వచనాలు

నవతెలంగాణ - ములుగు

ములుగు పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ శే పైడిమల్ల కృతజ్ఞుడు కుమార్తె వివాహం ములుగు డిఎల్ఆర్ గార్డెన్‌లో, వెంకటాపూర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు బుస సాంబయ్య కుమార్తె వివాహం వెంకటాపూర్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. మంత్రి సీతక్క హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ గ్రామ వాసులు అద్దూరి పద్మ కిష్టయ్య కుమార్తె వివాహం సందర్భంగా వధూవరులను ఆదివారం మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ ఆశీర్వదించారు. కాళేశ్వరంలో భువనగిరి రాజు మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

తాడ్వాయి : మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన కాంట్రాక్టర్, వ్యాపారవేత్త దొడ్డపల్లి సాంబయ్య కూతురు వివాహం హనుమకొండ లోని నక్కలగుట్ట వద్ద హరిత హోటల్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మద్దూరి రాజు, మాజీ ఎంపిటిసి లు దానక నర్సింగరావు, మేడిశెట్టి జయమ్మ ఆనందం, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, రవి, మాజీ సర్పంచ్ లు, క్లాస్మేట్స్, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, యూత్ నాయకులు తరలివచ్చారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల అభివృద్ధికి నిధులు మంజూరుపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితేల రాజయ్య ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఎం ఎంఆర్ గ్రాంట్ కింద కొయ్యూరు నుండి కుంభంపల్లి బీటి రెన్యువల్ కు రూ.141 లక్షలు, చిన్న తుండ్ల నుండి పెద్దతుండ్ల బీటీ రెన్యువల్‌కు రూ.102 లక్షలు, నాచారం నుండి తాడువాయి వరకు రెన్యువల్‌కు రూ.65 లక్షలు, సిఆర్ఆర్ గ్రాంట్ ఎస్సీ కాంపౌండ్ వివిధ గ్రామాల్లో రూ.72 లక్షలు సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

'పొదెం వీరయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి'

నవతెలంగాణ-మంగపేట

భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కు మంత్రి పదవి ఇవ్వాలని ఆదివాసి సేన మండల శాఖ అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం క ష్టి చేస్తున్న పొదెం వీరయ్య సేవలను గుర్తించి రాష్ట్ర నాయకత్వం ఆయనకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవిని కేటాయించి మంత్రిని చేయాలని ఆదినారాయణ కోరారు.

పలు రోడ్లకు నిధులు మంజూరు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాముత్తారం మండలానికి 28 వర్క్‌లకు గాను రూ.కోటి40 లక్షలు మంజూరు చేయించిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుకు మాజీ జెడ్పిటిసి లింగంపల్లి శారద దుర్గయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షులు సడవలయ్య, మాజీ జెడ్పిటిసి మడిపల్లి సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లిలో శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి దేవాలయంలో త్రివర్ణ పతాక రూపంలో అలంకరించి స్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు దుబాయ్ వేదికగా జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో న్యూజిలాండ్ పై భారత క్రికెట్ జట్టు గెలవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ అర్చకులు బలబత్తుల రాజ్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోకరెడ్డి, మామిడాల విజయ్,వీరగోని నాగరాజ్, పున్నం భాస్కర్ రెడ్డి,సాదు చంద్రయ్య, వీర మల్ల శ్రీకాంత్‌రెడ్డి, ఎడ్ల సంతోష్, విద్యుత్, మేడిపల్లి సాత్విక్, శ్రావ్య, పెండ్యాల వినయ్, రిషి వర్ధన్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ గృహాలు ఇస్తాం : మంత్రి సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాన్ని ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి; గ్రామీణ నీటి సరఫరా; మహిళా- శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం మండలం లోని రాఘవపట్నం గ్రామ పంచాయతీ ఇప్పలగడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు దక్కేలా చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, భూమి ఉన్న రైతులకు రైతు భరోసా, భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12000/- రూపాయలు అందిస్తుందని అన్నారు. మహిళా సంఘాల కు ఆర్టీసీ బస్సులు అందిస్తున్నాం అని, గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు కానీ, కాంగ్రెస్ పార్టీ అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తుంది



అని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు.ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు దక్కేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. మహిళా సంఘంలో సభ్యత్వం తీసుకున్న ప్రతి మహిళకు 10లక్షల ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. రాఘవపట్నం గ్రామ పంచాయితీ నందు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, ఇంకెవరికీ అయిన రాకుంటే వారికి కూడా ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ఎంపీడీఓ జవహర్‌రెడ్డి, తహసీల్దార్ సృజన్‌కుమార్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ఎంపీఓ పూ నెం శరత్, పంచాయితీ కార్యదర్శి సారయ్య, గ్రామ అధ్యక్షులు కంటెం సూర్యనారాయణ, కోరం రామ్మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

పస్రా గ్రామం ప్రాజెక్టునగర్ గ్రామంలో ఏఎన్ఎంగా సేవలందిస్తున్న జాకినపెల్లి సురేఖ ఇటీవల గుండెపోటుతో మరణించగా సురేఖ కుటుంబాన్ని మంత్రి దనసరి సీతక్క పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. సురేఖ మృతి బాధాకరమని, సురేఖ అందించిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

పరామర్శించి ఆదుకున్న సీతక్క

మండలంలోని పస్రా గ్రామంలో ఇటీవల విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదానికి సర్వస్వం కోల్పోయిన బోళ్ల అశోక్ కుటుంబాన్ని సీతక్క పరామర్శించి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన అశోక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటామని అన్నారు.

మహిళల సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మంత్రి దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

మహిళల సాధికారత ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా ములుగులో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగ కల్యాణి ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొని మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మహిళ సాధికారత కోసమే ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చూస్తేనే అర్థం అవుతుందని అన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్,వడ్డీ లేని రుణాలు మరెన్నో పథ



కాలు మహిళల కోసమే అందిస్తున్నామన్నారు. సమాజంలో మహిళలు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళల అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల మహిళ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

'బీసీ బిల్లుకు సహకరించాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు

అఖిలపక్షం బీసీ బిల్లుకు సహకరించాలని జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య కోరారు. ఆది వారం మండలంలోని కొయ్యూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పాటు విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. జాతీయ బీసీ సంఘం తరపున స్వాగతిస్తున్న ట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్ అమలుకు న్యాయపర చిక్కులు రాకుండా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి సహకరించాలన్నారు. దేశ జనాభాగా గణనలో బీసీ కులాల గణన చేసి ఉద్యోగాలతో పాటు చట్టస భలో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కేంద్రంలో మంత్రిశాఖ ఏర్పాటు చేసి బీసీలకు ప్రమోషన్లో ఉద్యోగాల ఎంపికలో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలన్నారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రధాన మంత్రి మోడీని ఒప్పించాలన్నారు. అఖిలపక్ష పార్టీ నాయకులు కూడా బీసీ రిజర్వేషన్ పెంపునకు సహకరించాలని కోరారు.

'రాఘవరావు మృతి తీరనిలోటు '

నవతెలంగాణ -తాడ్వాయి

విద్యావేత్త, మేధావి అయినా ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొర్నెబెల్లి రాఘవరావు ఆకస్మికంగా గుండెపోటుతో మృతిచెందడం విద్యార్థి లోకానికి తీరని లోటు అని ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడి భిక్షపతి అన్నారు. ఆదివారం ఆయన దశదినకర్మకు హాజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాఘవరావు కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెంలో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరం అన్నారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్పించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు మడి పూర్ణిమ, మేడారం సమ్మక్క పూజారి సిద్ధబోయిన సురేందర్, ఆలం శ్రీను, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు భూ సేకరణ కు సహకరించాలి : మంత్రి సీతక్క



నవతెలంగాణ -ములుగు

రైతులకు మెరుగైన నష్ట పరిహారం ఇప్పించుటకు సహకరిస్తామని, రైతులు భూ సేకరణ కు సహకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మంత్రి



సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్‌జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌తో కలసి రామచంద్రాపురం, జంగాలపల్లి, కాసిం దేవిపేట గ్రామాలలో వివిధ నీటి పారుదల కాలువల క్రింద భూమి కోల్పోయే రైతులతో సమావేశం నిర్వహించారు. రామప్ప, లక్నవరం లింక్ మెయిన్ కెనాల్ వలన జంగాలపల్లి, కాశీందేవిపేట రైతుల భూములకు సాగునీరు అందడం తో పాటు లక్నవరం జలాశయం పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రామచంద్రపురం ద్వారా వెళ్లే 1ఆర్, 2ఆర్ డిస్ట్రిబ్యూషన్ కాలువల క్రింద రామచంద్రపురం, మల్లం పల్లి గ్రామాల లో వ్యవసాయ భూములకు సాగు నీరు అందుతుందని తద్వారా మెరుగైన దిగుబడి వస్తుందని, రైతులు భూ సేకరణకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ విజయ భాస్కర్, ఇరిగేషన్ అధికారులు, రామచంద్రాపురం, జంగాలపల్లి, కాసిం దేవిపేట గ్రామాల రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.